అక్టోబరు నెల భారతి
వెలువడ్డది!
సాంఘిక, జ్ఞాన, సారస్వత విషయములపై రచనలతో కథలతో విమర్శలతో వెలువడు మాసపత్రిక.
మీరు తప్పక చదవండి!

ఆంధ్రపత్రిక

301567
Regd. No. M 1118
FOUNDER : DESODHARAKA K NAGESWARA RAO
సంపుటం 50 : సంచిక 184

ప్లాస్టిక్ కేన్
ఇంపోర్టెడ్ రా మెటీరియల్‌తో మన్నికకు నాణ్యతకు, ప్రసిద్ధిగాంచిన ప్లాస్టిక్ కేన్ రమ్యమైన రంగులను, అన్ని సైజులలోను ఆంధ్ర దేశంలో ప్రప్రథమముగా తయారు చేయుచున్నామని తెలుప సంతసించుచున్నాము. మరియు మా ఫ్యాక్టరీలో తయారగు ప్లాస్టిక్ ఆర్టికల్స్, ప్లాస్టిక్‌కేన్ టోకుగాను, చిల్లరగాను నగావద్ద లభించును.
విజయా ప్లాస్టిక్స్,
ఇండస్ట్రియల్ ఎస్టేట్ : : ఏలూరు (ఆంధ్ర)
మా ప్రొడక్ట్స్‌కు వ్యాపారానుభవముగల స్టాకిస్టులు కావలెను

సోమవారం 7-10-1963 ★★★ THE ANDHRA PATRIKA - MADRAS 6 పుటలు 7 నయాపైసలు

బొకారో ఉక్కుఫ్యాక్టరీ: 67 నాటికి ఉత్పత్తి ప్రారంభం

మంత్రిసుబ్రహ్మణ్యంహామీ: 4వ ప్రణాళిక ఆఖరుకు 45 లక్షల టన్నుల ఉత్పత్తి

రాయపూర్, అక్టోబరు 6:

బొకారో ఉక్కు ఫ్యాక్టరీ 1967 నాటికి ఉత్పత్తిని ప్రారంభిస్తుందని, ఏటా 15 లక్షల టన్నుల ఉత్పత్తిని సాగించగలదని, 1971-72 నాటికి ఉత్పత్తిశక్తిని 45 లక్షల టన్నులకు పెంచుతామని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమలమంత్రి శ్రీ సి. సుబ్రమణ్యం భిలాయ్‌లో వెల్లడి చేశారు.

నిన్న భిలాయ్ ఉక్కుకంపెనీ అధికారులు, ఇంజనీర్ల నుద్దేశించి మాట్లాడుతూ వారు చిట్టచివరకు భారత్ బొకారో ఫ్యాక్టరీని తనంతట తాను నిర్మించటానికి నిశ్చయించుకున్నదని తెల్పారు.

అమెరికాకు చేసిన అభ్యర్థనను భారత్ ఉపసంహరించుకున్నదనికూడా వారు చెప్పారు.

సమావేశానికి భిలాయ్ ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ శ్రీ ఇంద్రజిత్‌సింగ్ అధ్యక్షత వహించారు.

భారతదేశం ఇంతవరకు ఉక్కుపరిశ్రమ విషయంలో విదేశీయుల సహాయాన్ని తెచ్చుకున్నదని భారత్ త్వరితగతిన స్వయం ఆధారశక్తిని సంపాదిస్తున్నదని శ్రీ సుబ్రహ్మణం తెల్పారు.

ప్రధాని శ్రీ నెహ్రూ నవంబరు 16 వ తేదీన రాంచి భారీ ఇంజనీరింగ్ పరికరాల ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవంచేస్తారని వారు వెల్లడించారు.

భిలాయ్ ఫ్యాక్టరీ ఉత్పత్తి అంచనాలను అధిగమించిందని రూర్కేలా, దుర్గాపూర్ ఫ్యాక్టరీలు త్వరితగతిని ఉత్పత్తిని పెంచుతున్నాయని వారు తెల్పారు. భిలాయ్‌ఫ్యాక్టరీ ఉత్పత్తి వ్యయాన్ని 15 శాతం తగ్గించిందని ఈ ఉక్కుఫ్యాక్టరీల చుట్టూ అనుబంధ పరిశ్రమలు వెలుకొల్పబడతాయని వారు వెల్లడి చేశారు.

ఉక్కు ఫ్యాక్టరీలను నిర్మించటానికి దేశం ఇప్పుడు స్వతంత్రం సాధన సంపత్తిని సమకూర్చుకుంటున్నదని మంత్రి తెల్పారు. ఉక్కు ఫ్యాక్టరీల నిర్మాణాని కవసరమైన సామాగ్రిని దేశంలో తయారు చేస్తున్నారని, రాంచి భారీ ఇంజనీరింగసంస్థ దేశావసరాలను తీర్చగలదని వారు చెప్పారు.

ప్రభుత్వ ఉక్కు ఫ్యాక్టరీలలో పనిచేస్తున్న ఇంజనీర్లు, కార్మికులు ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణం, నిర్వహణల విషయంలో ఇప్పుడు ప్రయోజనకరంగా యొక్క సవాలును ఎదుర్కొనగలిగే స్థితిలో ఉన్నారని వారు వెల్లడిచేశారు. అవకాశాలు, సాధన సంపత్తిని అందజేస్తే ప్రభుత్వ రంగంకూడా ప్రయోజనకరంగా నిర్మించినంత సమర్థవంతంగా ఉక్కుఫ్యాక్టరీని నిర్మించగలదనే విషయాన్ని భిలాయ్, గూర్కేలా, దుర్గాపూర్ ఫ్యాక్టరీలు చాటి చెప్పాయని వారన్నారు.

భిలాయ్ ఫ్యాక్టరీ విజయానికి కారకులైన శ్రీ ఇంద్రజిత్ సింగ్‌లు వారు అభినందించారు.

భిలాయ్ ఫ్యాక్టరీ వార్షిక ఉత్పత్తిని 10 లక్షల టన్నులనుండి 25 లక్షల టన్నులకు పెంచుతున్నది. ఈ విస్తరణ కార్యక్రమం ఏ విధంగా నిర్వహింపబడుతున్నదీ మంత్రి పరిశీలించారు.

మద్రాస్, అక్టోబర్ 6: ఈ నెల 10 నుండి రెండువేలకు పైగా బహిరంగ స్థలాల్లో టపాకాయలు కాల్చడం నిషేధిస్తూ పోలీసు కమిషనర్ వుత్తరువు చేశారు.

ఆసియా, దూరప్రాచ్యదేశాలలో వ్యవసాయ పథకాల రచనపై ఢిల్లీలో జరిగిన సమావేశానికి సెప్టెంబర్ 30 వ తేదీన కేంద్ర ఆహారవ్యవసాయశాఖమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ ప్రారంభోత్సవం చేశారు. ఈ సమావేశంలో భారత్, ఇండోనీషియా, జపాన్, మలేసియా, పాకిస్తాన్, అమెరికా ప్రతినిధివర్గాలవారు పాల్గొన్నారు. శ్రీ స్వరణ్ సింగ్‌కు ఎడమవైపున వున్నవారు ఆహారశాఖ ఉపమంత్రి శ్రీ థామస్.

తెభయదేశాల మధ్య ఉద్రిక్తత నిర్మూలన

ఆల్జీరియా మొరాకోల నిర్ణయం

ఆల్జీర్స్, అక్టోబర్ 6: తమ ఉభయ దేశాలమధ్య ఉద్రిక్తతను అంతమొందించటానికి నిశ్చయించుకున్నట్లు ఆల్జీరియా మొరాకోలో నిన్న సంయుక్తంగా ప్రకటించాయి.

ఆల్జీరియా మొరాకోల సరిహద్దునజ్జాగ్రామంలో ఆల్జీరియా విదేశాంగమంత్రి, మొరాకో తాత్కాలిక విదేశాంగమంత్రుల సమావేశానంతరం ఈ సంయుక్త ప్రకటన వెలువడింది.

ఆల్జీరియా అధ్యక్షుడు బెన్‌బెల్లా, మొరాకో రాజు హసన్ II సమావేశ ఆవశ్యకతను గురించి విదేశాంగమంత్రులు మాత్రప్రాయంగా అంగీకరించారు.

స్వయంగా ఉక్కుమిల్లులు నిర్మించుకోగల స్థాయికి వచ్చామని వెల్లడి

తుంగభద్ర ఉక్కు తలుపుల ఫ్యాక్టరీ: మైసూరు ప్రభుత్వ పేచీ

పెట్టుబడి పెంచకపోతే పెత్తనం పూర్తిగా తమకు ఒప్పచెప్పాలని వాదం

('ఆంధ్ర పత్రిక' ప్రతినిధి)

హైదరాబాద్, అక్టోబర్ 6: మైసూరు ప్రభుత్వము ఈ ఏడాది తుంగభద్ర ప్రాజెక్టునుంచి కృష్ణాడెల్టా రెండవ తంటకు నీళ్లు ఇవ్వడానికి ముందట పేచీ పెట్టినట్లు, తరువాత నీళ్లు ఇచ్చినదని, మనకు నీళ్లు ఇచ్చినంతవరకు మళ్లీ జలాశయంలో వర్షాలవల్ల నీళ్లు నిండినవని అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది.

తుంగభద్ర బోర్డును రద్దుచేయాలని ఇంతవరకు ప్రత్యక్షముగా మైసూరు ప్రభుత్వము ప్రతిపాదన చేయలేదని వచ్చే బోర్డు సమావేశములో ఏమైనా తేలదలచుకున్నారని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు అన్నారు.

అయితే ఇప్పుడు మైసూరు ప్రభుత్వ పేచీ మరి తుంగభద్రలోని ఉక్కు తలుపులు కర్మాగారముపై పెత్తనము పూర్తిగా తనకివ్వాలని, తుంగభద్ర బోర్డు రద్దుగావాలని అంటే ఆంధ్రప్రభుత్వము ఒప్పుకోదు. ఇప్పుడు పనిచేస్తున్నగూడా బోర్డు రద్దు అయితే చిక్కుల్లో పడవలె. ప్రాజెక్టు హెడ్‌వర్క్సు మైసూరులో పడినందున ఇప్పుడు పడుతున్న చిక్కులు వుండవన్నారు.

ఈ షటర్ల ఫ్యాక్టరీ పెట్టుబడి మైసూరు ఒక కోటి రూపాయలు, ఆంధ్ర ఒకకోటి రూపాయలు పెట్టాలని అనుకున్నారు, కాని అంత పెట్టుబడి పెట్టలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము దు 25 లక్షల రూపాయలు పెట్టుటకు ఒప్పుకుని పోయినట్లు కలిగి వున్నదట.

ఇప్పుడు మైసూరు ఆ ఫ్యాక్టరీని విస్తృతము చేయాలనే ఉద్దేశ్యంతో ఆంధ్ర ప్రభుత్వాన్ని పెట్టుబడి హెచ్చు చేయమని, లేదా పూర్తి పూర్తిగా తమకు పెత్తనము ఇచ్చివేయమనటున్నారట. పాత లక్షల రూపాయలు పెట్టుబడి అయినా ఆ యంత్రాలు 20% శాతానికు ప్రయోజనం అంధ్ర కొస్తుందని దాని విలువ కోటి పాతిక లక్షలవరకు వుంటుందని ఆంధ్రవాదము.

ఆంధ్రలో హైదరాబాద్, సీతారామకర్మాగారాలను వృద్ధి చేస్తున్నారు. మొత్తానికి తుంగభద్ర షటర్ల ఫ్యాక్టరీ ఆంధ్ర, మైసూరులకు ఒక వివాదముగా పరిణమించింది. తుంగభద్రకు కన్నమైన షరతులు ఆంధ్ర ఎన్నడూ వప్పుకోదు ప్రభుత్వ ప్రతినిధి అన్నారు.

ఉత్తరప్రదేశ్ మంత్రివర్గ నిర్మాణం

పూర్తి స్వాతంత్ర్యం కావాలని సుచేత

లక్నో, అక్టోబర్ 5: రాష్ట్ర ప్రభుత్వ నిర్వహణకు తన మంత్రివర్గాన్ని ఎన్నుచేయటంలో పూర్తి స్వేచ్ఛ ఉండాలనే తమ వాదాన్ని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీమతి సుచేత కృపలానీ నేడు నొక్కి చెప్పారు.

'ఫలానా వ్యక్తి నాకు విధేయుడుగా ఉన్నాడో లేదో నేను తెలుసుకోవాలి. నేను స్వయంగా ఎన్నుకున్నవారే నాకు కావాలి' అని విలేకరుల గోష్ఠిలో తమ నిష్ఠను చేశారు.

వర్గ ప్రాతిపదికపై మంత్రివర్గ నిర్మాణ ప్రతిపాదన తమకు సమ్మతం కాదన్నారు.

తన మంత్రివర్గం పార్టీ కంటేటికీ ప్రతినిధ్యం వహించేదిగా ఉండాలని తానుకోరుతున్నానన్నారు.

తిరుపతినుండి సంజీవరెడ్డి రాక

హైదరాబాద్, అక్టోబర్ 6: ముఖ్యమంత్రి శ్రీ వీరం సంజీవరెడ్డి నిన్న రాత్రి తిరుపతినుండి తిరిగి వచ్చారు. తిరుపతిలో జరిగిన దక్షిణాది రాష్ట్రాల సమావేశములో శ్రీ సంజీవరెడ్డి పాల్గొన్నారు. ఆ సమావేశములో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుని కనుగొని చర్చించినట్లు తెలియవచ్చింది.

శ్రీ సంజీవరెడ్డి అక్టోబరు 8న జరిగే ఈ చర్చలను అక్కడ ఇంకా కొనసాగిస్తారు.

ఉద్రిక్తతల తగ్గింపుకు అనుకూలపరిస్థితి

న్యూయార్కులో చర్చలపై రష్యా బ్రిటన్ అమెరికా విదేశాంగమంత్రుల భావాలు

మాస్కో, అక్టోబర్ 6:

ఇటీవల న్యూయార్కులో జరిగిన త్రైరాజ్య సంభాషణల లక్ష్యం శాంతి రక్షణ, అంతర్జాతీయ రంగంలో ఉద్రిక్తత తగ్గింపుయత్నమూనని సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో "ఇజ్వెస్తియా" న్యూయార్క్ విలేఖరితో జరిపిన గోష్ఠిలో పేర్కొన్నారు.

గోష్ఠి వివరాలన్ని నిన్న "ఇజ్వెస్తియా" లో ప్రచురించింది.

అందులో ఆయన అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్, బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోమ్‌లతో మాస్కోలో జరిగిన అణ్వస్త్ర పరీక్షా నిషేధపరిమితి ఒప్పందం విషయ సమస్యల పరిష్కారానికి అనుకూల రాజకీయ వాతావరణం కల్పించినట్లు భావించినట్లు శ్రీ గ్రోమికో అన్నారు.

గరిష్ఠ లో బ్రిటిష్ అమెరికన్ మంత్రులతో సోవియెట్ ప్రధాని శ్రీ ఖ్రుశ్చేవ్ జరిపిన సమావేశాలు, అణ్వస్త్ర రహిత ప్రతిపాదన ముఖ్యమైనవి అయినా ఆ సమావేశాలు ఫలితాలు సాధించలేదు. ఆ చర్చలను గురించి ఉపసంహరించుకోలేదని "ఇజ్వెస్తియా" వ్యాఖ్యానించింది.

హోమ్ రస్క్‌ల వ్యాఖ్య

బ్రిటిష్ విదేశాంగమంత్రి లార్డ్ హోమ్ శనివారం న్యూయార్క్‌నుంచి విమానంలో లండన్‌కు బయలుదేరి వెళ్లారు. ప్రక్షేపణ అస్త్రాల్ప్రయోగ ఉద్రిక్తత తగ్గింపుకు ఇతర చర్యలు చేపట్టడం కృషి కొనసాగ గలదని ఆయన విలేకరుల గోష్ఠిలో పేర్కొన్నారు.

అమెరికా విదేశాంగమంత్రి శ్రీ డీన్ రస్క్ న్యూయార్క్‌లో విలేకరులతో గోష్ఠి జరుపుతూ కొత్త అంశాలేవీ బయటపెట్టకుండా అదే పాత చర్చలు గురించి ఉపన్యసిస్తూ ఆత్మీయంగా సాగినట్లు చెప్పడం జరిగింది.

అమెరికాలో భుట్టో యత్నం విఫలం

భారత ఉపఖండంలో ఆయుధ పోటీకి వాషింగ్టన్ వైముఖ్యం

వాషింగ్టన్, అక్టోబరు 5:

భారతదేశానికి మరింత ఆయుధ సహాయం చేయకుండా నిరోధించటంలో అమెరికాను గోకాడడానికి పాకిస్తాన్ విదేశాంగమంత్రి శ్రీ జుల్ఫికర్ అలీ భూట్టో కొనసాగిస్తున్న కృషి అంతగా కలిసిరాలేదని తెలియవచ్చింది.

ఇంతేకాకుండా కాశ్మీర్ తగాదా పరిష్కారమైనే, నాసా చర్చల్లో నిర్ణయించబడిన అదనపు సహాయం యిచ్చేటట్లు అమెరికాను ఒప్పించటంలో గూడా శ్రీ భూట్టో కృతకృత్యులు కాలేకపోయారని యిక్కడ పరిశీలకులు సూచించారు.

కాశ్మీర్ సమస్య, చైనాదాడిని పురస్కరించుకొని భారతదేశానికి అమెరికా చేస్తున్న సహాయము — యీ రెండు విషయాలపై సంప్రతింపులు జరపటం కోసమే తాను వాషింగ్టన్‌కు వచ్చినట్టు స్వయంగా శ్రీ భూట్టోయే చెప్పివున్నారు. పాకిస్తాన్ విదేశాంగమంత్రి నిన్న సాయంత్రం అధ్యక్షుడు కెనెడీని కలుసుకున్నారు.

అమెరికా సహాయ విదేశాంగమంత్రి శ్రీ డాక్టర్ జిల్లాస్‌ను అనేకసార్లు కలుసుకొని సుదీర్ఘ సంభాషణలు జరిపిన శ్రీ భూట్టో నిన్న సాయంత్రం 'వైట్ హౌస్'పద్ద పత్రికా విలేకరులతో మాట్లాడుతూ తనకృషి ఆశించి ఫలించలేదని, యీ చర్చలు యింకా కొనసాగవలసి వున్నదనీ తెలిపారు.

మరో అమెరికన్ ఉన్నతోద్యోగి, డిశంబర్‌లో రావల్పిండి వచ్చినప్పుడు యీ విషయాలన్నిటిపైన చర్చలు కొనసాగుతాయని ఆయన అన్నారు.

భారత పాకిస్తాన్ సంబంధాలు గత మూడు మాసాల్లో మరింత క్షీణించాయన్నారు. దీని కంతటికీ కాశ్మీర్‌సమస్యే మూలకారణమని పాకిస్తాన్ విదేశాంగమంత్రి చెప్పారు. అధ్యక్షుడు కెనెడీతో జరిపిన చర్చలో, కాశ్మీర్‌పై మధ్యవర్తిత్వ ప్రతిపాదన రాలేదని చెప్పవచ్చున్నారు.

చైనాతో సంబంధాలు

చైనాతో పాకిస్తాన్ సంబంధాలను ప్రస్తావించి అందులో విశేషంగాని, కొత్తగాని ఏదీ లేదన్నారు. 1950 లోనే పాకిస్తాన్, చైనాను గురించి చిన్నదనీ, తామిద్దరు చేస్తున్నదల్లా చైనాతో సంబంధాలను మామూలుస్థితికి తీసుకొని రావటానికేనని శ్రీ భూట్టో చెప్పారు. ఈ పద్ధతి యిదే విధంగా కొనసాగుతుందన్నారు. దీనినిబట్టి పాకిస్తాన్, చైనాలో మరింత సన్నిహితం కావటానికి యత్నిస్తున్నట్లు చెప్పవచ్చునని పరిశీలకులు పేర్కొన్నారు.

భారత ఉపఖండంలో ఆయుధాల పోటా పోటీలో భాగస్వామి కావటానికి అమెరికా గట్టిగా ప్రతిఘటిస్తున్నట్లు రక్షణ మంత్రి శ్రీ మెక్‌నమారా సూచించినదానినిబట్టి తెలుస్తున్నది.

పాకిస్తాన్ ముఖ్యంగా కావాలని కోరుతున్నది మరికొన్ని శతాబ్దాలకు పూర్వపు సేకరణ. తూర్పు పాకిస్తాన్‌లో తన సైన్యాన్ని యాంత్రిక వ్యవస్థగా మార్చటానికి అమెరికా తోడ్పాటు మాత్రమేనని యీ పరిశీలకులు తెలిపారు.

ఈ విషయంలో అమెరికా ఎలాంటి సూచనగాని చేసివుండలేదు.

బాబాఖరక్‌సింగ్ మృతి

ప్రముఖ సిక్కునాయకుడు

న్యూఢిల్లీ, అక్టోబరు 6: ప్రముఖ సిక్కునాయకుడు బాబా ఖరక్‌సింగ్ నేడిచట ఒక నర్సింగ్ హోంలో మధ్యాహ్నం 1 గం॥ 37 నిలకు పరమపదించారు.

వేటి ఉదయం వారి పరిస్థితి ప్రమాదస్థితిని దాల్చింది.

విమాన విన్యాసాలకు ఏర్పాట్లన్నీ పూర్తి

నవంబర్‌లో 3 వారాలపాటు నిర్వహణ: ఈ నెల బ్రిటిష్ విమానబలాల రాక

న్యూఢిల్లీ, అక్టోబర్ 6:

బ్రిటిష్, అమెరికా వైమానిక దళాల కాలుకు విమానాల సంయుక్త విన్యాసాలకు ఏర్పాట్లుచేయడం పూర్తయింది. బ్రిటిష్ వైమానిక దళాధికారులు, సిబ్బంది ఈ నెలాఖరున రెండు జట్లుగా వస్తున్నారు. అమెరికా వైమానిక దళాధికారులు, సిబ్బంది నవంబర్ ప్రారంభములో వస్తారు.

నవంబర్ మొదటివారంలో ప్రారంభించి ఈ సమిష్టి వైమానిక విన్యాసాలను 3 వారాల పాటు నిర్వహించడము జరుగుతుంది.

ఉత్తర సరిహద్దురంగంలో అమెరికన్ విమానాలు, తూర్పు సరిహద్దురంగంలో బ్రిటిష్ విమానాలు ఒకేసారి విన్యాసాలు జరుపుతాయి. బ్రిటిష్ వైమానిక దళానికి చెందిన ఒక స్క్వాడ్రన్ 'జాగ్వర్స్' విమానాలు, అమెరికా వైమానికదళానికి చెందిన ఒక స్క్వాడ్రన్ "ఎఫ్-100" అనే ఫైటర్ విమానాలు, ఆస్ట్రేలియాకు చెందిన రెండు కాన్‌బెర్రా బాంబర్ విమానాలు ఈ విన్యాసాలలో పాల్గొంటాయి.

అమెరికానుండి రాడార్ పరికరాలు వచ్చినవెంటనే, రాడార్‌ను ఉపయోగించటములో భారత వైమానిక సిబ్బందికి శిక్షణ యివ్వడము ప్రారంభమైనది.

"భారత వైమానిక సిబ్బంది రాడార్‌ను ఉపయోగించడం ఇరుదేశాల పరికరాలను పోలిస్తే చాలా తొందరగా నేర్చుకున్నారు. రాడార్ పరికరాలను ఉపయోగించడం నేర్చుకోడానికి వారుచూపిన ఉత్సుకత, దాన్ని ఉపయోగించడములో వారు చూపిన సామర్థ్యము మమ్మల్ని ముగ్ధులను చేశాయి." అని ఒక అమెరికన్ నిపుణుడు చెప్పారు. ఇది నిజంగా చాలా లాభకరమైన పరిస్థితి. ఎందుకంటే సమిష్టి వైమానిక ప్రదర్శన లక్ష్యము—రాడార్‌ను ఉపయోగించడములోను, లక్ష్యాన్ని ఎన్నుకోడంలోను; రాడార్ పరికరాలను పరిశీలించడంలోను భారత వైమానికదళ సిబ్బందికి శిక్షణ నివ్వడమే.

సంచార రాడార్ సహాయముతో పెద్ద పెద్ద వస్తువుల రక్షణ ఈ సమిష్టి శిక్షణ కార్యక్రమంలో ప్రధానాంశము, అమెరికా సహాయం లో భాగంగా పెద్ద పెద్ద వస్తువులలో శాశ్వతంగా ఏర్పాటుచేసే రాడార్ పరికరాలు చెప్పేవరకు ఈ సంచార రాడార్‌లు ఉపయోగించబడుతుంటవి.

వైమానిక విన్యాసాలలో పాల్గొనే మిత్రదేశాల వైమానిక దళాలతో సహా అంతా కొన్ని గుణపాఠాలు నేర్చుకోవడం జరుగుతుంది.

వైమానిక విన్యాసాల సమయంలో వాషింగ్టన్‌లో, న్యూయార్క్ నగరంలో వార్తా సంబంధాన్ని కలుపుటకే 'వీడియో కమ్యూనికేషన్' పరికరాలనుకూడా అమెరికా విమానదళమువారు ఏర్పరుస్తారు. విన్యాసాలు అనుకున్నట్టుగా ఏవిధంగానైనా చెడా సిబ్బంది నైనా అప్పటికప్పుడు తెప్పించుకునేందుకు దుకు వీలుగా ఈ పరికరాలు తీసుకరాబడుతున్నది.

ఈ సమిష్టి వైమానిక విన్యాసాలు ఏర్ ఫోర్స్-మార్షల్ అర్జున్‌సింగ్ అధ్యక్షత వహిస్తారు. బ్రిటిష్, అమెరికన్ వైమానికశాఖ సిబ్బందితో వైమానిక విన్యాస కార్యక్రమాలను సమన్వయపరుస్తారు.

వెస్టిండీస్ సమిష్టి వైమానిక విన్యాసాలు జరిపేచోటు ఎలాంటి స్థలాలు చేయబడలేదు, మొదటిసారిగా జరిపే ఈ విన్యాసాల ఫలితాలన్నీ, రెండవసారి విన్యాసాలు జరిపించటము ఆధారపడి వుంటుందని తెలుస్తున్నవి.

అమెరికా, బ్రిటిష్ వైమానిక సిబ్బందికి నివాసాదివసతులకు తగిన ఏర్పాట్లు చేయడము జరుగుతున్నది. వీరిలో చాలామంది గుడారాలలో వుంటారు. సమిష్టి వైమానిక విన్యాసాల ప్రచారానికి కృషి జరుగుతున్నది. భారతప్రభుత్వం తమకు ప్రచార సిబ్బందిని సమిష్టి సంఘము బ్రిటిష్, అమెరికా రక్షణ వర్గాలవారు ఇందుకు సంబంధించిన ప్రచార పథకం వివరాలను రూపొందిస్తున్నారు.

సైగాన్‌కు నిరసన

విలేఖరుల విషయమై అమెరికా చర్య

వాషింగ్టన్, అక్టోబర్ 6:

దక్షిణ వియత్‌నామ్ పోలీసులు ముగ్గురు అమెరికన్ విలేఖరులపై దౌర్జన్యాలు సాగించినందుకు సైగాన్‌లోని అమెరికా రాయబారి శ్రీ హెన్రీ కాబట్ లాడ్జ్ తీవ్రనిరసన తెల్పినట్లు విదేశాంగశాఖ మంత్రి డీన్ రస్క్ నిన్న నిక్కడ తెలియజేశారు.

అమెరికా విలేఖరులు నట్లు ప్రవర్తిస్తే చాలా కాలంగా అధికారులు ఫిర్యాదులు చేస్తూ వున్నామని, వారిచ్చిన వాగ్దానాలు పాటించబడకపోవడం దురదృష్టకరమని శ్రీ రస్క్ అన్నారు. ఇటీవలి దుస్సంఘటనపై యింకా ఒత్తిడి చేస్తున్నామన్నారు.

నేరస్థులను విచారించాలని నేషనల్ బ్రాడ్‌కాస్టింగ్ కంపెనీ కోరింది. ఈ సంవత్సరు చెందిన ఇద్దరు విలేఖరులపై దౌర్జన్యం జరిగింది.

సైగాన్‌లో బౌద్ధ భిక్షువు ఒకరు ఆత్మాహుతి ఆత్మదహనం చేసారు. అప్పటి నుంచి వెడుతున్న రథమును సేదా దుస్తులలో వున్న పోలీసులు భాధించారని అమెరికన్ విలేఖరులు చెప్పినట్లు సైగాన్ వార్త.

వారిలో ఒకరు బలాత్కారంతో ఫిల్మునిచ్చేయగా పోలీసులు కెమెరాను బలవంతంగా లాగుకొన్నారు.

సెంట్రల్ కెమెరామన్, బాడ్డులకు ఆత్మాహుతికి డబ్బు పెట్టుతున్నట్లు దక్షిణ వియత్‌నామ్ అధ్యక్షుడు గోడిన్‌దీమ్ ప్రకటించినట్లు సైగాన్ వార్త.

అంధ్రమంత్రిగారు మరి కేవ్రుమూడో పైజామా బరు 9వ ప్రారంభమయ్యే శాసన సభా సమిష్టి సమావేశములో గవర్నరు ప్రసంగమునకు తుది రూపము ఇస్తారు.

బక్షీ ప్రకటనపై ఆయూబ్ విమర్శ

కాశ్మీర్‌ను ఇతర రాష్ట్రాలతో సమానం చేయడం సమస్యతీర్మానాలకు విరుద్ధమట

రావల్పిండి, అక్టోబరు 6:

కాశ్మీర్‌ను రాజ్యాంగరీత్యా భారతదేశానికి మరింత సన్నిహితపరచి, భారత దేశంలోని మిగతా రాష్ట్రాలతో సమానంగా తీసుకురావాలన్న నిర్ణయం జరిగిందంటూ బక్షీ గులామ్ మహమ్మద్ ఇటీవలచేసిన ప్రకటనను పాకిస్తాన్ "ఖండించి తిరస్కరిస్తోంద"ని పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్ ఖాన్ నేడు తెలియజేశారు.

బక్షీ గులామ్‌మహమ్మద్ ప్రకటన భద్రతా మండలి తీర్మానాలకు విరుద్ధంగా ఉన్నట్లు స్పష్టమైనదని కూడా అయన అన్నారు.

అధ్యక్షుడు అయూబ్ విడుదల చేసిన వార్తాపత్రికలలో ఇలా ఉంది: "భద్రతామండలమైన ఈ ఎత్తు వేయటంలో భారతదేశానికి కొన్ని అంతర్జాతీయ విధానాలన్న ప్రోత్సాహం లభించిందని స్పష్టంగా తెలుస్తూనే ఉంది. ప్రత్యేకించి బ్రిటన్, అమెరికాలు ఇంకా పెద్ద పెట్టున సహాయంచేస్తున్నందుకుల్లనే భారతదేశం కాశ్మీర్ విషయంలో తన మొండివట్టును నిలుపుకొనడానికి, కాశ్మీర్ ప్రజల హక్కులను నేరాచిదియ్యాలన్న తన కృతనిశ్చయాన్ని అమలుజరపడానికి సాహసిస్తోంది.

"ఈ పరిస్థితులలో పాకిస్తాన్ తన సంక్షేమాన్ని, జమ్ము-కాశ్మీర్ ప్రజల సంక్షేమాన్ని కాపాడటానికి తనకు ఉచితమని తోచిన చర్యతీసుకునే హక్కును అట్టే పెట్టుకోక తప్పదు."

భద్రతామండలి తీర్మానాలను త్రోసిరాజని భారతదేశం ఇంతకాలంగా చేసుకుంటున్న చర్యలో ఇది కొత్తదని అయన అన్నారు.

"ఈ చర్య అక్రమమైనదని స్పష్టమవుతోంది. ఐక్యరాజ్యసమితికి, పాకిస్తాన్‌కు, జమ్ము—కాశ్మీర్ ప్రజలకు లోగడ చేసిన వాగ్దానాలను పూర్తిగా అక్రమించి భారతదేశం ఈ చర్య చేసుకుంటోంది," అని కూడా శ్రీ అయూబ్ పేర్కొన్నారు.

సమస్యా నిబంధనలను పాటించగలని భారతదేశం లాంఛనప్రాయంగా వాగ్దానం చేసినప్పటికీ, దీనివల్ల ఆ దేశానికి సమస్యా లంటే ఎంత చేస్తుమో సన్నిహితంగా నిరూపితం అయిందని అయన చెప్పారు. తదనంతరమూలంగా ప్రపంచం కళ్లకు తెలిసి "ఈ మూడవ సామ్రాజ్యవాదం విస్తరణ కాంక్ష"ను గ్రహించగలుగుతుందన్నారు.

దీనివల్ల భద్రతామండలి రేపాపిస్తాన్‌కు లేదా కాశ్మీర్ ప్రజలకు సంబంధించినంతవరకూ శాసనరీత్యా కాశ్మీర్ ప్రవేశపెట్టి లో ఎట్టిమార్పు కలుగకపోయినా, "జమ్ము కాశ్మీర్ విషయంలో భారతదేశం ఇంతకాలంగా అనుసరిస్తున్న ద్వంద్వవిధానం బయటపడిపోయింద"ని అయన తెల్పాను.

భద్రతామండలి తీర్మానాలను అమోదించింది మొదలుకుని, భారతదేశం తన వాగ్దానాలనుంచి బయటపడాలని శాయశక్తులా ప్రయత్నిస్తూనే ఉన్నదని శ్రీ అయూబ్ ఆరోపించారు.

కాశ్మీర్‌ను రాజ్యాంగరీత్యా భారతదేశంలోని ఇతర రాష్ట్రాలస్థాయికి తీసుకురావడానికి జరిగిన నిర్ణయాన్ని గూర్చి బక్షీ గులామ్ మహమ్మద్ చేసిన ప్రకటనను పాకిస్తానీ నాయకులు, చైనాను ఏమార్చేందుకు పాశ్చాత్య రాజ్యాలు భారతదేశానికి చేస్తున్న సహాయానికి వ్యతిరేకంగా తాము సాగిస్తున్న ప్రచారానికి వినియోగించుకుంటున్నారు.

భారతదేశానికి పాశ్చాత్య రాజ్యాలు ఆయుధాలు ఇవ్వటం మొదలుపెట్టినప్పటి నుంచి అధ్యక్షుడు శ్రీ అయూబ్ మొదలుకొని పాకిస్తానీ నాయకులందరూ దీనివల్ల (ఈ సైనిక సహాయంవల్ల) కాశ్మీర్ సమస్యను పరిష్కరించమనే విషయంలో భారతదేశం "మొండిపట్టు"ను ప్రోత్సహించినట్లు అవుతుందని అమెరికాకు తెలుపుతూ వస్తారు.

బక్షీ గులామ్ మహమ్మద్ ప్రకటన దరిమిలా, పాకిస్తాన్ ఆరోగ్యమంత్రి శ్రీ వజీర్‌ఖాదిర్ చౌదరి మాట్లాడుతూ, పాశ్చాత్య రాజ్యాల ఆయుధ సహాయం ఫలితంగా భారతదేశం "తలదిరుగు పెక్కింద"ని నోరు పారేసుకున్నారు.



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

ఎలెక్ట్రికల్ ఇన్‌స్పెక్టరేట్

నోటిఫికేషన్

ఆంధ్రప్రాంతములోని లైసెన్స్‌డ్ ఎలెక్ట్రికల్ కంట్రాక్టర్లకు, ఇప్పటివరకు మంజూరు చేయబడుచుండే కొన్ని మినహాయింపులు 31-12-63 వ తేదీకి తరువాతకూడా అమలుపరుచుచుట అవసరమని తమ ఇటీవలి సమావేశములో లైసెన్సింగ్ బోర్డువారు తీర్మానించియున్నారు.

1964 సంవత్సరమునకు తమ లైసెన్సులు పునరుద్ధరించుకొనగోరు ఆంధ్రప్రాంతము నందలి లైసెన్స్‌డ్ కంట్రాక్టర్లు, "1960 ఎలెక్ట్రికల్ లైసెన్సింగ్ రూల్స్" నందలి 34/2 ఏ(1), 34/2 ఏ(2), 34/2 బి(1),40(1), 43&44(2) రూల్సును కూడా సంతృప్తిపరచవలసి యున్నది. అనగా వారు తమ సర్టిఫికేట్లతో,ఈ ఆఫీసునుండి జారీచేయబడిన క్రమమైన పర్మిట్ పొందియున్న ఒక సూపర్‌వైజరును నియమించుకొనవలసి ఉన్నది. మరియువారు పనిలో ఉంచుకొనియున్న వైరింగు సిబ్బందిలోనివా రందరు సరియైన పర్మిట్టు పొందియుండవలెను. వారివద్ద పోర్టబుల్ 500-వి మెగ్గర్ కూడా వుండవలెను.

కాబట్టి 1964 సంవత్సరమందు తమ లైసెన్సులను పునరుద్ధరించుకొనగోరుఆంధ్రప్రాంతమందలి లైసెన్స్‌డ్ కంట్రాక్టరుం కందరకు యిందువలన తెలియపర్చున దేమనగా వారు, తమ దరఖాస్తులను ఫారము 'ఎస్'లో పంపుచూ సదరు ఫారములో తెలిపిన ఎక్స్‌క్లూషన్ లతో పై ఆఫీసునకు **30-11-63** తేదీనగాని అంతకుముందుగానగాని చేరునట్లు పంపవలెను. 30-11-63 తేదీతరువాత 31-12-63 తేదీకి ముందుగా దాఖలయ్యే దరఖాస్తులతో, తిన్యూయల్ ఫీజు రు. 25/లతో అదనముగా రు. 10/- చెల్లించి పొందిన ఒరిజనల్ చలానాను కూడా జతపరిచి పంపవలెను.

కే. అనంతస్వామిరావు,
శక్రటరీ, లైసెన్సింగ్ బోర్డు,
ఆఫీస్ ఆఫ్ ది శక్రటరీ లైసెన్సింగ్ బోర్డు,
పి. డబ్ల్యు. డి.,
259, ఖైరతాబాద్, హైదరాబాద్.

4 కీలక రంగాలలో ఉత్పత్తి పెరుగుదల

వివరాలు వెల్లడి

న్యూఢిల్లీ, అక్టోబరు 5: ఉక్కు, విద్యుచ్ఛక్తి, బొగ్గు, రవాణా—ఈ నాలుగు ప్రధాన రంగాలలో తృతీయ ప్రణాళికలోని రెండవ ఏడాదిలో ఉత్పత్తి పెరుగుదలను చూపిందని ప్రణాళికా సంఘానికి అందిన ఉత్పత్తి వివరాలు తెల్పుతున్నాయి.

ఉక్కు ఉత్పత్తి 40 లక్షల టన్నులకు పెరిగింది. 1962-63 ఆఖరయ్యేనాటికి ప్రభుత్వరంగంలోని మూడు ఉక్కు ఫ్యాక్టరీలుపూర్తి ఉత్పత్తిశక్తిని అందుకున్నాయి. ప్రస్తుతం ఉక్కుఉత్పత్తి వెనకు 3,60,000 టన్నులు.

బొగుఉత్పత్తి 550 లక్షల టన్నులనుండి 640 లక్షల టన్నులకు పెరిగింది. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి 10 శాతం పెరిగింది. మరో 4900 పట్టణాలు, పల్లెలకు విద్యుచ్ఛక్తి సౌకర్యాలను కల్గించారు.

రైల్వేరవాణా క్రిందటేడుకన్నా 11 శాతం పెరిగింది. వాగన్ల ఉత్పత్తి 19,000 నుండి నుండి 26,000 కు పెరిగింది.

కొత్త రైలుమార్గాల నిర్మాణం, విస్తరణకు సంబంధించిన పెక్కు పథకాలుకూడా ఈ ఏడాదిలో పూర్తిచేయబడినట్లు తెలుస్తున్నది.

ఈ ప్రణాళికాంతానికి 100 కేంద్ర గిడ్డంగులు

కలకత్తా, అక్టోబర్ 1: తృతీయ ప్రణాళికాంతానికి దేశంలో వ్యవసాయోత్పత్తి సరుకులను నిల్వచేయటానికి కేంద్ర గిడ్డంగినంస్థకు 100 గిడ్డంగులు ఏర్పడగలయని సంస్థ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ డి. సి. దాస్ నేడిచట వెల్లడిచేశారు.

సంస్థ 1957-58లో 7 గిడ్డంగులతో తన కార్యకలాపాలను ప్రారంభించిందని,ఇప్పుడు సంస్థకు 1,00,082 టన్నుల నిల్వశక్తికల 78 గిడ్డంగులు ఉన్నాయని వారు పత్రికావిలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు.

14 రాష్ట్రాలలో గిడ్డంగి సంస్థలు యింత వరకు మొత్తం సుమారు 4 లక్షల టన్నుల సరకులను నిల్వచేయగల 475 గిడ్డంగులను వెంకట్పాయని వారు వెల్లడించారు.

హోండురాస్‌తో దౌత్య సంబంధాలు రద్దు

అమెరికా నిర్ణయం

వాషింగ్టన్. అక్టోబరు 4: హోండురాస్‌తో రాయబారికంగా దౌత్యసంబంధాలు రద్దు చేసుకుంటున్నట్లు అమెరికా నేడు లాంఛనప్రాయంగా ప్రకటించింది.

అదేశంలో నిన్న సైనిక విప్లవం సంభవించి అధ్యక్షుడు రమోన్ విల్డా మొరాల్స్ ప్రభుత్వం పదవిపై దరిపిలా అమెరికా ఈ నిర్ణయానికి వచ్చింది.

విదేశాంగశాఖ నేడు ఈ ప్రకటనచేస్తూ, హోండురాస్‌కు అమెరికా సైనిక, ఆర్థిక సహాయాన్ని యా వత్తు — దయరచిచేసే సహాయంతప్ప—నిలిపేయబడినవనికూడా తెల్పింది.

కంపాలా, అక్టోబరు 4: బుగాండా బాకా ఉగాండా అధ్యక్షులుగా ఎన్నిక అయినారు.

పి. & టి. డిపార్టుమెంటు ఆంధ్ర సర్కిల్

ఈ క్రింద తెలిపిన ప్రకారము అయా పోస్టు ఆఫీసులలోను, గల గుమాస్తాల ఉద్యోగాల కున్నూ ఆర్. ఎం. ఎస్. సార్టర్ల (గుమాస్తాలతోసహా) ఉద్యోగాలకున్నూ దరఖాస్తులు కోరబడుచున్నవి. స్త్రీలుకూడా అర్హులు. ఈ ఉద్యోగాలు తాత్కాలికమైనవి. కానీ శాశ్వతము చేయవచ్చును. లేదా విరామములేకుండా పొడిగించుచుండవచ్చును. జీతము రు. 110-4-150-5-175-ఇబి-6-205-ఇబి-7-240 మరియు కేంద్రప్రభుత్వ రేట్ల ప్రకారము మామూలు అలవెన్సులు యివ్వబడును. విద్యార్హతలు: మెట్రిక్యులేషన్‌లో పరీక్ష లేక దానికి సమానమైనదిగా యూనివర్సిటీ లేక బోర్డుచే నడుపబడుచున్న యందు-అందులో తీసికొన్న సబ్జెక్టులతో నిమిత్రములేకుండా—చెల్లియుండవలెను. 6 వ ఫారమునందుగాని లేక హయ్యర్ సెకండరీ మరీ పరీక్షలు స్కూలుపరీక్షలోని ఉత్తీర్ణత యా రిక్రూట్‌మెంటుకు గమనికలోని తీసుకోబడదు. మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షయందు ఇంగ్లీషు ఒకసబ్జెక్టుగా లేకుండా ఉత్తీర్ణులైనవారు కూడా యా రిక్రూట్‌మెంటుకు అర్హులు. కాని వీరిని యెన్నుకొన్నప్పుడు, వీరు ఏ పార్టుమెంటు రూల్సు మరియు రెగ్యులేషన్ ప్రకారము ఇంగ్లీషులో నడుపబడు పరీక్షలందు — తమ ఉద్యోగ గ్రేడ్‌నందు భాషపర్చుటక ముందుగా ఉత్తీర్ణులు కావలసియుండును. **వయస్సు:** 1963 జూలై 1-వ తేదీనాటికి 18 యేండ్లకు తక్కువగాను 23 యేండ్లకు హెచ్చుగాను వుండరాదు. షెడ్యూల్డు కులములు/తెగల అభ్యర్థులకు గరిష్ఠ వయోపరిమితి 5 యేండ్లవరకు సడలింపబడును. ఇతర మరికొన్ని వర్గములవారికుకూడా గరిష్ఠ వయో పరిమితిలో కొంత సడలింపు చూపబడును.

దరఖాస్తు ఫారములను అభ్యర్థులకు యివ్వబడే సమాచారంలో, హైదరాబాద్ జి.పి.ఓ నుండిగాని, హెడ్‌పోస్టాఫీసు అన్నింటినుండిగాని యీ సర్కిల్‌నందలి డివిజనల్ సబ్ పోస్టాఫీసు అన్నిటినుండిగాని **ఉచితముగా 31 అక్టోబరు 1963** వరకు పొందవచ్చు, భర్తీచేసిన దరఖాస్తు ఫారములను, వానితో పవదనియున్న సర్టిఫికేట్లతో సరాసరి పోస్టుమాస్టర్ జనరల్, ఆంధ్రసర్కిల్, హైదరాబాద్-1 వారికి **5 నవంబర్ 63** తేదీనాటికి చేరునట్లు పంపవలెను. నిర్ణయించిన కాలములోగా దాఖలైనవో, ఎంప్లాయ్‌మెంటు ఎక్స్‌ఛేంజిద్వారా పంపిన దరఖాస్తులు కూడా అంగీకరింపబడును. నిర్ణీత తేదీకి దరిమిలాన దాఖలైన దరఖాస్తులు నిరాకరింపబడును. మెట్రిక్యులేషన్ లేక దానికి సమానమైన పరీక్షయందు పాందిన మొత్తము మార్కులకు, హెచ్చు విద్యార్హతలు, ప్రీదర్హతలవలన పొందు బోనస్‌మార్కులు చేర్చగా రాగల మొత్తము మార్కులు శాతములయిక్క పరుంక్రమముపై సెలెక్షన్ ఆధారపడి యుండును. ఎన్నుకొనబడిన అభ్యర్థులు ఉద్యోగములో నియమింపబడుటకు ముందుగా నిర్ణయింపబడిన శిక్షణ పొందవలెను. మరియు శిక్షణకు, ఉద్యోగముప్రకారముండు సెక్యూరిటీవాసి యివ్వవలెను.

భాషీల వివరములు

యు నిట్ పేరు	తెలుగు	ఉర్దూ	ఇంగ్లీషు	హిందీ	మొత్తము
	పోస్టల్ డివిజనులు				
1. అనంతపూరు	1	1	—	2	
2. కడప	—	—	3	3	
3. నెల్లూరు	7	2	1	10	
4. తూర్పు గోదావరి	2	—	—	2	
5. హైదరాబాదు	23	5	5	33	
6. కృష్ణా	12	—	1	13	
7. కర్నూలు	—	3	—	3	
8. మహబూబ్‌నగర్	11	11	5	27	
9. నెల్లూరు	—	1	2	3	
10. నైజామాబాద్	9	1	2	12	
11. శ్రీకాకుళం	14	7	2	23	
12. విశాఖపట్నం	—	2	2	4	
13. పశ్చిమ గోదావరి	7	3	1	11	
14. నెల్లూరు	12	3	2	17	
	ఆర్. ఎం. ఎస్. డివిజనులు				
1. 'వై' డివిజన్	53	11	7	71	
2. 'జెడ్' డివిజన్	29	5	5	39	
	ఆర్. ఎల్. ఓ. యూనిట్				
1. ఆర్. ఎస్. ఓ. హైదరాబాద్	—	2	1	3	

(షరా: ఈ సమాచారము మార్కులవెంబే అవసరములేదు.)

DA-XVII(459)/63

క్రీడారంగం

లాయిన్స్ హాకీ:

జపాన్, అమెరికాలపై భారత్, పాక్‌ల గెలుపు

లాయిన్స్, (ఫ్రాన్సు), అక్టోబరు 5: నేడిక్కడ అంతర్జాతీయ హాకి టోర్నమెంటులో భారత్ జపాన్‌ను 4-0 గోలులతో ఓడించింది. అమితవేగంగాను,ఉన్నత స్థాయిలోను జరిగిన ఈ మ్యాచీలో జపాన్ తలవనితలంపుగా గట్టి పోటీ నిచ్చింది.

జపాన్ గోల్‌కీపర్ హిరోషిహిరా కొన్ని ఖరారు గోలులను నివారించి ప్రేక్షకుల మన్ననలు పొందారు.

పోటీ ప్రారంభమైన ఎనిమిదవ నిమిషంలో పాటల్ మొదటిగోలు, 32 వ నిమిషంలో థరన్‌సింగ్ రెండవగోలు, 33 వ నిమిషంలో ఉద్దాసింగ్ మూడవ గోలు, 66 వ నిమిషంలో మొహిందర్‌లాల్ నాల్గవ గోలుకొట్టారు.

జపనీయుల ఆటవేగం, భారతీయుల యాంత్రిక ప్యాసింగ్ మెచ్చదగినవి.

నేడే జరిగిన మరొక మ్యాచీలో పాకిస్తాన్ అమెరికాను 7-0 గోలులతో ఓడించింది. విరామ సమయానికి పాకిస్తాన్ 2-0 గోలులతో అధికృత వహించివున్నది.

భారత్‌కు తిరిగి గవర్నర్ జనరల్ కప్ కుస్తీ పోటీలలో

శ్రీ లంకపై గెలుపు

కొలంబో, అక్టోబరు 5: నేటి రాత్రి యిక్కడ భారత్ — సింహళం కుస్తీపోటీలో భారత్ 7-1 బేట్‌లతో గెలుపొంది వరుసగా మూడవసారి గవర్నర్ జనరల్‌కప్‌ను గెలుచుకొన్నది.

నాలుగు పోటీలను చిత్తుద్వారా, మూడింటిని పాయింట్ల అధికృతబట్టి భారత్ గెలుచుకొన్నది.

భారతజట్టులో వ్యక్తిగతక్రీడాకారుడు, రవ్ లీడ్‌ఖాన్ యిల్‌పోటీ, హజారాలాల్, రామ్ స్వరూప్, జస్‌రామ్, భీమసింగ్ కలరు.

రైల్వే వెయిట్ లిఫ్టింగ్ పోటీలు

ఖరగ్‌పూర్‌లో అక్టోబర్ 11, 12, 13 తేదీలలో జరిగే జూనియర్ ఇంటర్ రైల్వే వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొనేందుకై దక్షిణ రైల్వేజట్టు సభ్యులుగా క్రిందివారు ఎన్నికైనారు:

శ్రీయుతులు ఆర్. బాలు (కెప్టెన్), ముత్తుస్వామి, శ్రీనివాసన్, ఎస్. సూర్యారావు రాయప్ప, వాగదరజన్, బాలన్, బాషా, గోవిందస్వామి, అర్జన్, రంగరాజ్, నటరాజన్ దేవరాజన్, అలగన్, ఆర్. ఎస్. సీరాజ, శాబర్నతి, స్టీల్స్,

మేనేజర్: జె. ఎస్. స్మిత్:
కోచ్: ఆర్. ఎస్. కృష్ణన్.

లాయన్స్ టోర్నమెంటులో జట్ల స్థానాలు

లాయన్స్, అక్టోబర్ 4: ఇక్కడ అంతర్జాతీయ హాకీ టోర్నమెంటులో బదుమ్యాచీలు పూర్తయి, మరి రెండు జరుగనున్న సమయంలో నేడు మ్యాచీలు నిర్వహించక ఆటగాళ్లకు విశ్రాంతి యిచ్చారు.

ఇప్పటికి భారత్ నాల్గింటిలో గెలుపొంది ఒకటి "డ్రా"కాగా అన్నిజట్లలోకి ప్రథమ స్థానం వహించి వున్నది. పశ్చిమ జర్మనీ మూడింటిలో గెలుపొంది రెండు "డ్రా" కాగా ద్వితీయ స్థానం వహించి వున్నది.

1960 లో ప్రపంచ ఒలింపిక్ ఛాంపియన్‌షిప్ గెలుచుకొని వున్న పాకిస్తాన్‌కు లాయన్స్‌లో చుక్కెదురైంది. మూడు మ్యాచీలలో గెలుపొంది, ఒకదానిలో ఓడిపోయి ఒకటి "డ్రా" కాగా తృతీయ స్థానం వహించి వున్నది. హాలెండ్ పరిస్థితి కూడా సరిగా ఇలానే వుంది.

పారిస్(సిసిలీ), అక్టోబర్ 5: నిన్న ఇక్కడ పాలెర్మో అంతర్జాతీయ లాన్ టెన్నిస్ టోర్నమెంటులో మూడవ రౌండ్‌లో వింబుల్డన్ విజేత, అమెరికను శ్రీ ఛక్ మెహర్లీని ఇటలీ పాట్టి అలగాడు జి. మెర్లో ఓడించివేసి టెన్నిస్‌వర్గాలకు దిగ్భ్రాంతి కలిగించారు.

శ్రీ మెర్లో 6-4. 6-3 గేములలో గెలుపొందారు.

ఆకాశవాణి

[తెలుగులో వార్తలు: ఉ॥ 7; మ॥ 1.50; సా॥ 7; ఆంగ్లంలో వార్తలు: ఉ॥ 8; మ॥ 1.30; సా॥ 6; రా॥ 9.]

మంగళవారం, అక్టోబర్ 8

హైదరాబాద్-ఎ

(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-45 భక్తిరంజని (విజయవాడనుండి రిలే) 6-55 సూక్తి ముక్తావళి 7-15 ఈ మాసపు పాట: ఎస్. చిత్తరంజన్ (హిందీ) 7-20 సంచికాపఠనం 7-30 మగంసంగీత్ 7-45 రవిశంకర్: సితార్ 8-15 విజయవాడలో 9-00 వాతావరణ సూచన.

మ॥ 11-40 ఉన్నత పాఠశాలలకు 12-10 ఉన్నత పాఠశాలలకు (ఉర్దూ) 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే) 1-30 వాద్యగోష్ఠి: 1-40 హిం. వా. 2-00 బి వలె 2-10 ఉ. వా. 2-20 బి వలె.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాం. వా. 6-15 ప్రస్తుతాంశం 6-20 సుగం సంగీత్ 6-30 నగరవాణి 7-15 కవ్వడి శ్రోలలకు 7-30 బి వలె 8-30 వీణువు: నిలయిద్వాంసుడు 8-55 ఆంగ్ల ప్రసంగం 9-15 ఉ. వా. 9-30 బి వలె 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

విజయవాడ

(357.1 మీటర్లు)

ఉ. 6-30 శుభోదయం 6-45 భక్తిరంజని: 6-55 సూక్తి ముక్తావళి 7-15 చతురంగం 7-30 సంగీతం: సారంగి 8-15 భక్తిగీతాలు 8-30 అర్. కె. శ్రీకంఠన్

మ. 11-30 రాష్ట్రగానం 11-40 ఉన్నత పాఠశాలలకు (హైదరాబాద్‌నుండి రిలే) 12-10 భారతదేశం చెప్పాలాటము 12-20 వాద్య సంగీతం 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్‌నుండి రిలే) 1-00 వనితావాణి 1-30 లలిత సంగీతం 1-40 హిం. వా. 2-00 హితావరణ సూచన.

సా. 6-00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయవార్తలు 6-15 నేటి విశేషం 6-20 గ్రామస్థుల రేడియోగోష్ఠి 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 సాహిత్యసందిని (విజయవాడ నుండి రిలే) 7-45 రేడియో వార్తావాహిని 8-00 శ్రోలలు కోరిన పాటలు 8-30 ఎ వలె 9-15 ఆంగ్ల ప్రసంగం 9-25 విరామ సంగీతం 9-30 వి. దొరస్వామి అయ్యంగార్: వీణ 10-30 ఎ వలె 10-35 వాతావరణసూచన ప్రసార సమాప్తి జనగణమన.

మద్రాస్ (ఎ)

(416.7 మీటర్లు)

ఉ॥ 6-45 మంగళగానం 6-50 తుది స్పీడర్‌గల్ 7-00 అరుల్‌వాక్కు 7-05 వాద్యగోష్ఠి 7-10 నేటి కార్యక్రమ వివరణ (తమిళం) 7-15 త. వా. 7-30 కుయుడై క్కుర్‌ల్ 7-45 వార్తా వాహిని (తమిళము) 7-55 విరామ సంగీతం 8-00 మధురగీతం.

మ॥ 1-00 మాడర్ నిగష్చి స్త్రీలకు 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 హితావరణ సూచన, గీతమంజరి 2-00 త. వా. 2-10 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 గురువాయూర్ పాట్టమ్మాల్ 6-05 ప్రాంతీయ కెయిదిగల్ 6-15 కెయిది కవ్వల్‌గల్ 6-20 గ్రామస్థులకు (తమిళం) 7-15 త. వా. 7-30 చిత్రగానం 7-45 ఎమ్. బాల మురళీకృష్ణ 8-55 విరామ సంగీతం 9-00 సంగీత మాం 9-15 దేవభక్తి పాటలు (హిందీ) 9-30 లవల్ నాటిక 9-45 ప్రసంగం (తమిళం) 10-00 బి వలె 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి. జనగణమన.

మద్రాస్ (బి)

(211.3, 60.98 మీ.)

ఉ॥ 6-45 ఎ వలె 7-15 సంగీత మంజరి 7-30 ఎ వలె.

(211.3 మీ. 41.90 మీ)

మ॥ 12-00 కార్మికుల కార్యక్రమం 12-30 ప్రసారసమాప్తి 1-00 కదంబం 1-40 గీత మంజరి.

(211.3 60.98 మీ.)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 6-05 ఎ వలె 6-20 వాతావరణసూచన (ఆంగ్లం) 6-30 కార్యక్రమ వివరణ(తమిళం)6-35 గురువాయూర్ పాట్టమ్మాల్ 7-15 వాద్య సంగీతం 7-30 ప్రసంగం (తమిళం) 7-45 ఎ వలె 8-55 ఆం. ప్రసంగం 9-15 ఆం. కార్యక్రమం 9-30 ఆంగ్ల ప్రసంగం 9-40 సంగీతామృతం 10-35 ప్రసారసమాప్తి, జనగణమన.

మదరాసు వార్తలు

ఆహారవస్తువుల ధరలపట్టీలు

మదరాసు, అక్టోబరు 4: వర్తకులు, అత్యవసర వస్తువుల ధరల పట్టీలను దుకాణాలలో విధిగా ప్రదర్శించవేయగల ఒక ప్రతిపాదనను గురించి మదరాస్ ప్రభుత్వం ఆలోచిస్తున్నది. ఈ విషయంలో తగు విధమైన ఉత్తరువులు 'నిదానంగా' ఆమోదింపబడగలవని తెలుస్తున్నది.

దసరా, దీపావళికి ప్రత్యేక చక్కెర కోటా

మదరాసు, అక్టోబరు 4: దసరా, దీపావళి పండుగల సందర్భంలో ప్రజలకు పంపిణీ చేయటానికిగాను మదరాసు కలెక్టర్, నగర వర్తకులకు ప్రత్యేక పంచదార కోటా కేటాయించారు.

అక్టోబరు 6 నుంచి 19 వరకు టి. యు. సి. యస్, తదితర సహకార సంఘాలు మనిషికి ఒక కిలోగ్రాము వంతున చక్కెర అమ్మటానికి అనుమతించబడ్డాయి.

వివాహాల సమోదు నిబంధనల తయారీ

మదరాసు, అక్టోబరు 4: హిందూ వివాహాలచట్టంకింద వివాహాలను యిప్పట్నిబట్టి సమోదు చేసుకోటానికి రాష్ట్రంలోని హిందువులలో అన్ని తరగతులవారికి వర్తింపచేయటానికి వీలుగా నిబంధనలను రూపొందించే విషయమై మదరాసు ప్రభుత్వం ఆలోచిస్తున్నది.

గౌరవ మేజస్ట్రేటు హఠాన్మరణం

మదరాసు, అక్టోబరు 4: తేనాంపేటలోని హెచ్. డి.రాజానగర్‌కు చెందిన గౌరవ మేజిస్ట్రేటు శ్రీ జి. బి. నాయుడు, నిన్న ఒక అభియోగం సందర్భంలో హైకోర్టులో 'మాస్టర్' ముందు మాట్లాడుతూ హఠాత్తుగా కుప్ప కూలిపోయారు. లాబడుదూర్ శాస్త్రి, మొరార్జీదేశాయ్‌గార్ల పేర్లు వినవస్తున్నాయి, కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ సంజీవయ్య వుండవచ్చని కూడా విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి (శ్రీ నిజలింగప్ప—శ్రీ అతుల్య ఘోష్, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ కామరాజ్ గార్లతో సంప్రతించి నిన్న సాయంత్రమే ఇక్కడకు తిరిగి వచ్చారు.

కాంగ్రెసు అధ్యక్షపదవిని చేపట్టేందుకు శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీ కామరాజ్ ఏమంత సుముఖత చూపడంలేదని తెలుస్తున్నది. కామరాజు పథకం దృష్ట్యా కాంగ్రెసు అధ్యక్షపదవికి ఎక్కువ ప్రాముఖ్యత వచ్చింది. పరిపాలనా విభాగానికి వ్యవస్థా విభాగానికీ, రెంటికీ ప్రాముఖ్యత యివ్వబడినది.

ప్రజలకు ఆమోదయోగ్యుడైన నాయకుని కాంగ్రెసు అధ్యక్షపదవికి ఎంపికునేందుకు కృషి జరిగింది.

మదరాసులో ఎల్లింగ్టన్ బృందం

ప్రపంచ ప్రసిద్ధమైన జాజ్ వాద్యనిపుణులు

మదరాసు, అక్టోబర్ 6, ప్రపంచప్రసిద్ధమైన జాజ్ సంగీతవిద్వాంసుడు డ్యూక్ ఎల్లింగ్టన్ బృందం, బెంగుళూరునుంచి నిన్న మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు. ఈ జాజ్ బృందంలో 18 మంది సభ్యులున్నారు.

డ్యూక్ ఎల్లింగ్టన్ మ్యూజిగా ఉన్నందువల్ల ప్రస్తుతం ఢిల్లీలో చికిత్సపొందుతున్నారు.

హైదరాబాద్, బెంగుళూర్ కార్యక్రమాలను జయప్రదంగా నిర్వహించిన బిల్లీ స్ట్రేహోరన్ యీ బృందానికి నాయకత్వం వహిస్తున్నారు.

30-35 సంవత్సరాలక్రిందట స్థాపించబడిన ఎల్లింగ్టన్ ఆర్కెస్ట్రా ఇంతకాలమైనప్పటికి ఎలాంటి మార్పులకు లోనుగాకుండ తన ప్రత్యేకతను నిలుపుకున్నదని యీబృందం నాయకుడు శ్రీ స్ట్రేహోర్న్ నిన్నసాయంత్రం విలేఖరుల గోష్ఠిలో తెలియజేశారు.

ఎల్లింగ్టన్ ఆర్కెస్ట్రా మదరాస్ నగరంలో ఈ 6, 7 తేదీలలో ప్రదర్శనలు ఇస్తున్నది.

జాజ్ సంగీతపూర్వోత్పత్తిరాజను గురించి, ఒకవ్యక్తికు సమాధానంగా 'నేటూ వుండండి అని శ్రీ స్ట్రేహోరన్ చెప్పారు. భారతీయ సంగీతంపట్ల తమకుగల ఆసక్తిని వివరిస్తూ భారతసంగీతం వినటానికి తమకెన్నో అవకాశాలు లభించినవన్నారు. ఈ సందర్భంలో ఆయన సుప్రసిద్ధ భారత సితార్ విద్వాంసుడు పండిత రవిశంకర్ పేరును ఉదహరించారు.

'జాజ్‌కుగల విశ్వజనీనతను ప్రస్తావించిన అందులోని వాద్యాలకు ఎలాంటి విశిష్టత, ప్రత్యేకతఉన్నదో స్వయంగా దానికి అలాంటి ప్రత్యేకత ఉందన్నారు. ప్రతినాదానికి స్వకీయమైన ఒక జీవము, వైఖరి ఉన్నవన్నారు జాజ్ ఒకవిధంగా పలువురికాంవైఖరులు లాలిత్యమని చెప్పవచ్చునన్నారు.

ఎల్లింగ్టన్ బృందంలో శాక్సోఫోనిస్టు హారిహార్నెల్,—వీరు క్లారియెనెట్‌గూడా వాయిస్తారు. మృదంగ విద్వాంసుడు (ట్రంపెటర్ కూటీ విలియమ్స్, జానీ హడ్జెస్ ప్రభృతి ప్రముఖ జాజ్ వాద్యనిపుణులు ఉన్నారు.

బెంగుళూరులో కలరా

కార్పొరేషన్ హెల్త్ ఆఫీసరు వివరణ

బెంగుళూరు, అక్టోబరు 5: కలరాసోకి మరణించినారని చెప్పబడే 12 మందిలో ఇద్దరు మాత్రమే కలరావల్ల మరణించారని, తక్కిన వారు ఇతర రోగాలవల్ల మరణించారని, బాక్టీరియ లాజికల్ పరీక్షలవల్ల ఈ విషయం తేలిందని కార్పొరేషన్ ఆరోగ్యశాఖాధికారి మొన్న ప్రకటించారు.

కలరా సోకిందన్న 64 మందిలో 6 గురి మాత్రమే వాస్తవానికి కలరా సోకిందని అయన చెప్పారు.

కార్పొరేషన్‌వారి నిర్దేశకను ఆధారంగా చేసుకొని రాష్ట్రంలోఆరోగ్యశాఖామంత్రి డా. నాగప్పగారు మంగళవారంలోపల శాసనసభకు నివేదిక సమర్పించవలసి వున్నది. అక్టోబర్ 12 నుండి 30వ తేదీ లోపు కలరావల్ల బెంగుళూరులో 30మంది మరణించారని ప్రకటించడం హాస్యాస్పదంగా వున్నదని (స్వ. వి.)

కాంగ్రెసుఅధ్యక్షునిఎన్నిక: పోటీ నివారణకు కృషి

తిరుపతిలో చర్చలు జరిపిన నాయకుల వివరణ

మద్రాస్, అక్టోబరు 5: కాంగ్రెసు అధ్యక్షపదవికి ఏకగ్రీవముగా ఒకపేరు సూచించడానికి నాయకులమధ్య గతరెండు రోజుల చర్చలలో యత్నము జరిగినట్లు మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప నేడు ఇక్కడ చెప్పారు.

శ్రీయుతులు కామరాజు, నిజలింగప్ప, సంజీవరెడ్డి, అతుల్యఘోష్, యు. ఎస్. మల్లయ్య రెండురోజులపాటు ముందు తిరుపతిలో తరువాత మహాబలిపురంలో సమాలోచనలుజరిపి తిరిగి వచ్చారు. ఈ సమాలోచనలు విమానాశ్రయంలో కూడా ఒక గంట సేపు కొనసాగాయి.

ఇదిగాక ఇంకా అనేక విషయాలు చర్చకు వచ్చినట్లుగూడా శ్రీ నిజలింగప్ప తెలియజేశారు.

కాంగ్రెసు అధ్యక్ష పదవికి ఎవరిని బలపరచదలచారని అడుగగా "చెప్పడము కష్టం. సాధ్యమైనంతవరకు పోటీలేకుండా ఏకగ్రీవముగా జరగాలని మా అభిమతం" అని శ్రీ నిజలింగప్ప అన్నారు.

పోటీ వుంటుందా అనగా "వుండదనుకుంటాను" అని అన్నారు.

శ్రీ అతుల్యఘోష్ బొంబాయికి, శ్రీ సంజీవరెడ్డి హైదరాబాద్‌కు బయలుదేరి వెళ్ళారు.

సంజీవయ్యే ఉంటారా?

(స్వకీయ విలేకరి)

బెంగుళూరు, అక్టోబర్ 6: అఖిల భారత కాంగ్రెసు అధ్యక్షపదవికి శ్రీయుతులు అతుల్య ఘోష్, కామరాజ్, లాల్‌బహదూర్ శాస్త్రి, మొరార్జీదేశాయ్‌గార్ల పేర్లు వినవస్తున్నాయి, కాంగ్రెసు అధ్యక్షులుగా శ్రీ సంజీవయ్యే వుండవచ్చని కూడా విశ్వసనీయంగా తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి (శ్రీ నిజలింగప్ప—శ్రీ అతుల్య ఘోష్, శ్రీ సంజీవరెడ్డి, శ్రీ కామరాజ్ గార్లతో సంప్రతించి నిన్న సాయంత్రమే ఇక్కడకు తిరిగి వచ్చారు.

కాంగ్రెసు అధ్యక్షపదవిని చేపట్టేందుకు శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, శ్రీ కామరాజ్ ఏమంత సుముఖత చూపడంలేదని తెలుస్తున్నది. కామరాజు పథకం దృష్ట్యా కాంగ్రెసు అధ్యక్షపదవికి ఎక్కువ ప్రాముఖ్యత వచ్చింది. పరిపాలనా విభాగానికి వ్యవస్థా విభాగానికీ, రెంటికీ ప్రాముఖ్యత యివ్వబడినది.

ప్రజలకు ఆమోదయోగ్యుడైన నాయకుని కాంగ్రెసు అధ్యక్షపదవికి ఎంపికునేందుకు కృషి జరిగింది.

రాజ్యాంగం 17 వ సవరణ బిల్లు

ప్రజాభిప్రాయ సేకరణకు విజ్ఞప్తి

(స్వకీయ విలేకరి)

నెల్లూరు, అక్టోబర్ 5: రాజ్యాంగపు 17 వ సవరణ బిల్లుపై ప్రజాభిప్రాయాన్ని తెలుసుకునేందుకు, సెలెక్టు కమిటీగాని, దాని ఉపసంఘము గాని రాష్ట్రాలలో పర్యటించాలని అఖిల భారత వ్యవసాయదారుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బి, రామచంద్రారెడ్డి నేడిక్కడ చెప్పారు.

ఏజ్జాపనలు సమర్పించుకోడానికి యిచ్చిన వ్యవధి ఏమాత్రము చాలదని; ఈ బిల్లు విషయంలో తొందరపాటు తగదని, ఈ విషయాలను లోక్‌సభ సభాపతికి, ప్రధాని నెహ్రూకు, రాష్ట్రపతికి కూడా తెలియజేయడమైనదని ఆయన అన్నారు.

మిస్ తెరిష్కోవా నవంబరు 10 ఢిల్లీకి ఆగమనం

న్యూఢిల్లీ, అక్టోబర్ 5: రష్యా వ్యోమయాత్రికురాలు మిస్ వాలంటీనా తెరిష్కోవా, వ్యోమ యాత్రికుడు శ్రీ వాలెరీబైకోవ్స్కీతో పాటు నవంబరు 10వ తేదీన న్యూఢిల్లీ వస్తారని నేడిచట అధికారరీత్యా ప్రకటింపబడ



ముదినేపల్లి గ్రామంలో శ్రీ యెర్నేని వేంకటేశ్వరరావు తమ తండ్రి కీ॥ శే॥ చలమయ్య జ్ఞాపకార్థం కట్టించిన పశువుల ఆస్పత్రిభవనానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం చేస్తున్నప్పటిచిత్రం.
(ఆస్పత్రి ప్రారంభోత్సవం వార్త — 4 వ పేజీ)

అస్సాం గిరిజన ప్రాంతాలకు సంపూర్ణ స్వపరిపాలన

ప్రత్యేక రాష్ట్రానికి ప్రత్యామ్నాయం: ప్రధాని ప్రతిపాదనలు: త్వరలో గిరిజన నాయకుల మహాసభ పరిశీలన

న్యూఢిల్లీ, అక్టోబర్ 5:

ఒకవంక అస్సాం రాష్ట్రం సమైక్యతను కాపాడుతూనే వేరొక వంక ఆ రాష్ట్రంలోని పర్వతప్రాంతాలవారికి సంపూర్ణస్వయం పరిపాలనాధికారం లభింపజేయడానికి ప్రధాని శ్రీ నెహ్రూ నేడు కొన్ని "ఇదమిత్థమైన ప్రతిపాదనలు" చేయడంతో, ఆ ప్రాంతాలతో ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చెయ్యాలన్న సూచనపై ఒక ముఖ్యమైన చర్య తీసుకున్నట్లు అయింది.

ఈవేళ తమను కలుసుకున్న అఖిలపక్ష కొండజాతి నాయకుల మహాసభ ప్రతినిధి వర్గానికి ప్రధానమంత్రి ఈ ప్రతిపాదనలు చేశారు.

"పరైనంత త్వరలో" అఖిలపక్ష కొండజాతి నాయకుల మహాసభను సమావేశపరచి, ఈ ప్రతిపాదనలను నివేదించటం జరుగుతుందనీ, వీటిపై అదే ఒక నిర్ణయానికి రాగలదనీ ప్రతినిధివర్గం సభ్యులు తెల్పారు. అయితే ప్రధానమంత్రి పైశ్రీ మాత్రం తమకు సంతృప్తి కలిగించిందని వారు తెలియజేశారు.

"మా కోరికను మన్నించాలనీ, ఈ సమస్యను (ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చెయ్యాలన్న సూచనను) పరిష్కరించాలనీ ప్రధానమంత్రి ఆదుర్దా పడుతున్నారు" అని పార్లమెంటు సభ్యుడు. ప్రతినిధివర్గం సభ్యుడు అయిన ప్రొఫెసర్ జి. జి. స్వెల్ చెప్పారు.

ప్రతినిధివర్గంలో శ్రీయుతులు విలియం సన్ (శాసనసభ్యుడు) బి. బి. లింగ్‌డోజ్ (శాసనసభ్యుడు), ప్రొఫెసర్ ఆర్. ఎస్. లిట్‌గ్డ్, లాల్‌మళియా, ఫ్టాన్లీ నికోల్సరాయ్ (శాసనసభ్యుడు, మహాసభ కార్యదర్శి) కూడా ఉన్నారు. ప్రధానమంత్రితో వీరు నిన్న 95 నిమిషాలసేపు, నేటిఉదయం సుమారు ఒకగంట సేపు సమాలోచనలు జరిపారు.

స్వయం పరిపాలన ప్రతిపాదనలను మహాసభ ఆమోదించినట్లయితే, వివరాలను రూపొందించేందుకు ఒక సంఘాన్ని నియమించటం అతరువాత తీసుకోవలసిన చర్య.

సంఘాన్ని నియమించేందుకు పూనుకొనవలసినా? అని ప్రధానమంత్రి తమను ప్రశ్నించారని ప్రతినిధివర్గం సభ్యులుచెప్పారు. అయితే ఆ ప్రతిపాదనను ముందుగా మహాసభకు నివేదించాలని తాము అనుకున్నట్లు వారు ప్రధానమంత్రికి తెలియజేశారు.

ప్రధానమంత్రి ఈ దిగువ ప్రతిపాదనలు చేశారని వారు వివరించారు. కొండ ప్రాంతాల పాలనకై అస్సాం మంత్రివర్గంలో కొందరి మంత్రులను నియమించటం (2) కొండ ప్రాంతాల పరిపాలన, అభివృద్ధి వ్యవహారాలు చూచేందుకై అస్సాం సచివాలయంలో ప్రత్యేక విభాగం ఏర్పాటుచేయటం (3) కొండ ప్రాంతాలకు సంబంధించి రాష్ట్ర శాసనసభ ఏ శాసనం చేసినా దానిని ఆమోదించేందుకు తమకు ఉపయోగమని లోచిన శాసనాలు ప్రవేశపెట్టేందుకు అధికారాలు ఉండగల ఒక ప్రాంతీయ సంఘాన్ని ఆ ప్రాంతాలనుంచి ఎన్నికైన శాసనసభ్యులతో ఏర్పాటు చేయటం (4) కొండ ప్రాంతాలకు సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలను తయారుచేసే అధికారం కూడా ఆ సంఘానికి ఉంటుంది (5) సచివాలయంలోనూ, దానిక్రింద పనిచేసే అన్ని శాఖలలోనూ పరిపాలనావసరాలు సరి, కొండ ప్రాంతాల అవసరాలకు వినియోగించుకొనవలసిన భాషను కొండ ప్రాంతాల ప్రతినిధులే ఎన్నుకుంటారు. (6) కొండ ప్రాంతాల పరిపాలనకు అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తారు. అవి కొండప్రాంతాల మంత్రుల లెజ్జాయిషీలోనే ఉంటాయి. (7) కొండ ప్రతినిధుల సిఫార్సుపై ముఖ్యమంత్రి ఆ ప్రాంతాల మంత్రులను నియమిస్తారు.

పార్లమెంటులోనూ, రాష్ట్ర శాసనసభలోనూ కొండప్రాంతాలకు ఇప్పుడున్న ప్రాతినిధ్యాన్ని హెచ్చించే విషయం పరిశీలించవలసి కూడా ప్రధానమంత్రి అడిగినందున ప్రతినిధివర్గం సభ్యులు తెల్పారు.

శ్రీ నెహ్రూ గత జూన్‌మాసంలో అస్సాం వెళ్ళినప్పుడు మహాసభ ప్రతినిధులు తమను కలుసుకుని మాలోచనలు జరిపారు. కొండ ప్రాంతాలలో ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చెయ్యాలని కోరారు. ఆ మరుసటి రోజు 1000 మంది ప్రతినిధులు ఢిల్లీలో ప్రధానమంత్రి ఎదుట ప్రదర్శన నిర్వహించారు. "ఎంతకాలానికి మహాసభలో సంప్రదించి పాలనాధికారం' అధికారాన్నిచ్చేందుకు నిర్ణయించి వెళ్లడించరని ఇప్పటి ప్రతినిధివర్గం తెలియజేసింది.

అస్సాం కొండప్రాంతాల వారికోసం ఒక ఫెడరల్ విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేసే విషయం కేంద్ర విద్యాశాఖ, విశ్వవిద్యాలయాల విరాళాలసంఘం పరిశీలిస్తున్నాయని అస్సాం కొండజాతినాయకుల ప్రతినిధివర్గం వేదు ఇక్కడ తెల్పింది.

ఢిల్లీ విశ్వవిద్యాలయం ఫక్కీలో ఇలాంటి విశ్వవిద్యాలయాన్ని ఒకటి ఏర్పాటు చెయ్యాలని, కొండప్రాంతాలకు చెందిన నలుగురు పార్లమెంటు సభ్యులు కొంతకాలంక్రితం సూచించారు.

ప్రధానమంత్రిని కలుసుకున్నప్పుడు తాము ఈ విషయం కూడా చర్చించామని, ప్రతిపాదన సూత్రప్రాయంగా బాగానే ఉన్నదని ప్రధానమంత్రి అన్నారనీ ప్రతినిధివర్గం సభ్యుడొకరు తెల్పారు.

నాగాలాండ్ పరిపాలనా వ్యవస్థకు, నాగా తిరుగుబాటుదారులకు మధ్య మంతనాలు జరగాలన్న ప్రతిపాదన ఇంతవరకూ రాలేదని నాగాలాండ్ ప్రధాన పరిపాలనాధికారి శ్రీ షీలూ అవో నేడు ఇక్కడ చెప్పారు.

శ్రీ అవో విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ నాగాలాండ్ భారత సమాఖ్యలో అంతర్భాగమని నాగా తిరుగుబాటుదారులు అంగీకరించినట్లయితే, వారిని కలుసుకుని మంతనాలు జరపడానికి తాము సంసిద్ధంగా ఉన్నామని చెప్పారు. అయితే ఇంతవరకూ తిరుగుబాటు నాగులెవరూ తమను కలుసుకోలేదని తెల్పారు.

ప్రధానమంత్రి పార్లమెంటరీ కార్యదర్శి శ్రీ జమీర్ ఇటీవల లండన్‌లో నాగా తిరుగుబాటుదారుల నాయకుడు శ్రీ ఫిజో తో జరిపిన చర్చలనుగూర్చి ప్రశ్నించగా శ్రీ అవో తగు సమాధానాలు ఇవ్వలేదు

"శ్రీ జమీర్ ఇప్పుడు లండన్‌లో ఉన్నారు కాబట్టి, సంప్రదింపులు అయిన తరువాత అడుగవలసింది" అని శ్రీ అవో అన్నారు.

శ్రీ అవో, నెహ్రూ ఇక్కడ ప్రధాని శ్రీ నెహ్రూను కలుసుకుని నాగాలాండ్ ఎన్నికలు సవి, పరిపాలనా వ్యవహారాలను గూర్చి చర్చించారు.

నాగాలాండ్‌లో ప్రప్రథమంగా ఎన్నికలు పిబ్రవరిలో జరుగుతాయని లయన్సు వెల్పారు. రాష్ట్ర శాసనసభకు 46 మంది సభ్యులు, పార్లమెంటు ఉభయ సభలకు ఒక్కొక్క సభ్యుడు చొప్పున ఎన్నికవుతారు.

ఎన్నికలు జరగటం నాగా తిరుగుబాటుదారులకు ఇష్టంలేదని, వాటికి అంతరాయం కలిగించగలమని అందుకనే వారు ప్రచారం చేస్తున్నారని శ్రీ అవో తెలియజేశారు. అయితే రాష్ట్ర పరిపాలనా వ్యవస్థ ఎన్నికలు నిర్వహించాలని కృతనిశ్చయంతో ఉన్నదని స్పష్టం చేశారు.

ఇండోర్‌లో విద్యార్థుల అల్లర్లు 17 గురికి గాయాలు

నెలవుల నిమిత్తం పేచీ

ఇండోర్, అక్టోబరు 5: నేడిచట విద్యార్థులు అల్లర్లు జరిపిన సందర్భంలో ప్రత్యేక పోలీసు పోలీసులకు తగిలి 17 మంది పోలీసు గాయపడ్డారు: వారిలో ఒకరు తీవ్రంగా గాయపడ్డారు తరువాత పాఠశాలలు సెలవులకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన ఉత్తరువులు కోలేదని విద్యార్థులు తీవ్రంగా ఆగ్రహించారు. సుమారు 1000 మంది విద్యార్థులు, వారు రాళ్ళు విసిరారు. పోలీసులు, ఫైరింగ్ జరపకుండా వారిని చెదరగొట్టారు. ఆందోళనను అదుపులో పెట్టారు.

విద్యార్థులలో సంఘ విద్రోహశక్తులు విషపూరిత, తటస్థ విధానం, చైనా-భారత్ సరిహద్దు సంఘర్షణ, క్యూబా మొదలైన సమస్యలపట్ల చైనావైఖరి వారి సంప్రయోజనానికి నిదర్శనమని ఖండించింది కూడా.

జమ్మూ భూభాగం ఆక్రమణకు పాక్ సేనల విఫలయత్నం

భారత పోలీసులు దురాక్రమణదారులను తరిమికొట్టిన వైనం

జమ్మూ అక్టోబర్ 5:

హమీర్ ఫార్ అంతర్జాతీయ సరిహద్దులోని నాథూకులియన్ అనే గ్రామంవద్ద ఒక భూఖండాన్ని స్వాధీనం చేసుకోటానికి పాకిస్తాన్ చేసిన యత్నాన్ని, భారత సరిహద్దు పోలీసులు ధ్వంసం చేశారు ఈ భూఖండం జమ్మూరాష్ట్రంలో అఖ్‌నూర్ ప్రాంతంలో ఉంది.

ఈ భూమిని ఆక్రమించుకోవటం కోసం పాకిస్తాన్ సైన్యాలు సెప్టెంబర్ 28 న, యీ ప్రాంతంలో సమీకరించబడి వుండటం భారత సరిహద్దు పోలీసుల కంట పడ్డది. భారత పోలీసులు, తరుటంలో చర్య తీసుకొని భారతదేశం వైపున వున్న యీ ప్రదేశం నుంచి పాకిస్తాన్ దురాక్రమణదారులను వెనుకకు తరిమివేశారు.

రెండురోజుల క్రితం పత్రికా ప్రతినిధులు యీ గ్రామాన్ని దర్శించినప్పుడు అక్కడి వ్రజలు గొప్ప మనో నిబ్బరంలో ఉండటం వారు గమనించారు. భారత సైన్యం పట్ల గల తమ విశ్వాసాన్ని వారు వ్యక్తం చేశారు. ఈ గ్రామీణులు తమ మామూలు పనిపాటలు చేసుకుంటున్నట్లు గూడా యీ విలేఖరులకు కనిపించింది.

యుద్ధ విరమణ సరిహద్దువద్ద పాకిస్తానీ కాల్పులకు అలవాటు పడిపోయిన భారత సరిహద్దు గ్రామాలవారు తిన్నగా సరిహద్దు గీత వరకు తమ భూములను దున్నుకుంటున్నారు.

యుద్ధవిరమణ హద్దుమీద వున్న మోరే గ్రామంలో ప్రజల జీవితం మామూలుగానే సాగిపోతున్నది. స్త్రీలు, యథేచ్ఛగా పొలాల్లో తిరుగుతూ తమ పనిపాటలు చేసుకుపోతున్నారు. యుద్ధవిరమణ హద్దుకు అవతల వైపున కోయల్ గ్రామంలో ఉన్న పాకిస్తాన్ సైన్యాలు, గ్రామీణుల కంటనడేటట్టు యీవతల వైపున భారత గ్రామాల్లోని పిల్లలు బడి—చెట్టుగుడు ఆడుకుంటున్నారు.

క్రిందటి వారాంతంలో పాకిస్తాన్ ఆక్రమణలోని ఖరియన్ అనే ప్రాంతంనుంచి పెద్ద పెట్టున ప్రేలుళ్లు, మందుగుండు సామాగ్రి కాల్పులు వినిపించినా భారత పౌరులు లక్ష్యపెట్టలేదు. అదంతా పాకిస్తాన్ సైనిక తంత్రమని ఒకరన్నారు.

కైరాన్ భవిష్యత్

ప్రధాని నెహ్రూ ఇంకా తుది నిర్ణయానికి రాలేదు

న్యూఢిల్లీ, అక్టోబరు 6:

పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రతాప్ సింగ్ కైరాన్‌పై చేయబడిన ఆరోపణలపై ప్రధాని నెహ్రూ తన నిర్ణయానికి రాలేదని అధికార రిత్యానిన్న ఇక్కడ తెలిసింది.

శ్రీ కైరాన్ భవిష్యత్ విషయమై ప్రధానినెహ్రూ ఒక నిర్ణయాని కొచ్చారని కొన్ని పత్రికలు ప్రకటించిన వార్తలు ఆధారరహితములని, ఊహాగానాలకి అధికార ప్రతినిధి చెప్పారు:

కైరాన్‌పై చేయబడిన ఆరోపణలు, సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పులో పేర్కొనబడిన కొన్నిమాటలకు సంబంధించిన సమస్యంతటినీ ప్రధానినెహ్రూ యింకా పరిశీలిస్తున్నారనీ, శ్రీ కైరాన్‌ను ఆయన కుమారులను కలుసుకోవడమేగాకుండా దేశీయాంగ మంత్రి శ్రీ జి. ఎల్. నందాతో ఈవారం చర్చించినట్లు తెలుస్తున్నది.

డెహరాడూన్ నుండి తిరిగిరాగానే ప్రధాని నిర్ణయము ప్రకటించబడుతుందని భావించబడుతున్నది. ఈవేళ 11 న శ్రీ నెహ్రూ డెహ్రాడూన్ వెళ్లి మూన్నాళ్లు అక్కడ వుంటారు.

మైసూరు మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

చర్చకు శాసనసభ అనుమతి

(స్వకీయ విలేఖరి)

బెంగుళూరు, అక్టోబర్ 5: మైసూరు మంత్రివర్గముపై ప్రతిపక్ష నాయకుడు శ్రీ ఎస్. నిజప్ప, మరో 7 మంది సభ్యులు చేసిన విశ్వాసరాహిత్య ప్రతిపాదన మైసూరు శాసనసభ నేడు అనుమతించింది.

అవిశ్వాసతీర్మాన ప్రతిపాదనను 55 మంది ప్రతిపక్ష సభ్యులు బలపరచారు. ఈ ప్రతిపాదనను చర్చకు తీసుకునేందుకు సభ ఆమోదించినదని సభాపతి శ్రీ వైకుంఠబరిగ ప్రకటించారు. ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప రాజధానిలో లేనందున, ప్రతిపక్ష నాయకుడు శాసనసభ నాయకుని కలుసుకుని, చర్చకు తేదీని నిర్ణయించాలని సభాపతి సూచించారు.

మంత్రివర్గంపై 11 ఆరోపణలున్నాయి. గనుక, ఈ తీర్మానాన్ని చర్చించేందుకు 7 రోజులు వ్యవధి యిస్తవలసిందిగా ప్రతిపక్ష సభ్యుడు శ్రీ పరమేశ్వరప్ప సభాపతిని కోరారు.

చైనా భారత సంఘర్షణపై ప్రపంచ కమ్యూనిస్టు మహాసభ

సోవియట్ పత్రిక సూచన: పెకింగ్ అకారణ దండయాత్ర సోషలిజానికే విద్రోహమని విమర్శ

మాస్కో, అక్టోబర్ : 5

చైనా-భారత్ సరిహద్దులో సాగించిన చర్యలకు చైనా నాయకులను సోవియెట్ రష్యా ఖండించింది శాంతియుత సహజీవనంపైన, స్వాతంత్ర్య పోరాటం సాగిస్తున్న దేశాలకు యివ్వదగు మద్దతుపైన మార్క్సిస్ట్ లెనినిస్ట్ పార్టీలు ఆమోదించిన మార్గానికి చైనానాయకుల ధోరణి భిన్నంగా వున్నదని వివరించింది కూడా.

సోవియెట్ రష్యా సిద్ధాంత రాజకీయ పత్రిక "కమ్యూనిస్టు" అక్టోబర్ సంచికలో ఘాటు పదజాలం క్రుమ్మరించి ప్రాసిన వ్యాసంలో భారత్ సరిహద్దులో చైనా చర్యలు భారత ప్రతిపక్షాలకు బలమిచ్చినదన్నారు.

"కమ్యూనిస్టు"లో సోవియెట్ దృక్పథం పునరుద్ఘాటించబడినందున చైనా-రష్యా సంబంధాలు గురించి, చైనా భారత్ సరిహద్దు సంఘర్షణతోసహా ఇతర అంతర్జాతీయ విషయాలలో చైనా నాయకుల వైఖరి గురించి చర్చించేందుకు ప్రపంచ కమ్యూనిస్టు పార్టీల మహాసభ జరుగవచ్చునని అంటున్నారు.

మద్రాసులో సర్కస్ డేరా పరశురామప్రీతి

—10 మందికి గాయాలు

మద్రాస్, అక్టోబర్ 6: నిన్న రాత్రి ఎస్. బి. ఎ. ఎ. గ్రౌండ్స్‌లో కమలా సర్కస్‌లో అగ్నిప్రమాదము సంభవించి గుడారము, కొన్ని పరికరాలు దగ్ధమయ్యాయి. పరుగుదీసి గాయాలు తగిలాయి. అందులో ఇద్దరు స్త్రీలకు ముగ్గురు పురుషులకు జనరల్ ఆస్పత్రిలో చికిత్సచేశారు. ముగ్గురికి స్వల్ప గాయం. జనము రద్దీలో అదుగుడు గాయపడ్డారు, గాయపడినవారిలో సర్కస్‌లో పనిచేసే ఒక వ్యక్తి, మరొక స్త్రీ పరిస్థితి ప్రమాదకరముగావుంది. ఇద్దరు పిల్లలకు ఆస్పత్రిలో చికిత్సచేసి పంపివేశారు.

జంతువులన్నీ సురక్షితముగా వున్నాయి.

రెండవఆట అడుతూవుండగా రాత్రి 9 గంటలకు అగ్నిప్రమాదము సంభవించి 45 నిమిషాలసేపు మంటలు చెలరేగాయి. శనివారము గనుకవుండటం వల్ల నిన్న జనము కూడా ఎక్కువగా వచ్చారు.

సర్కస్‌కు రక్షణము వైపున మొదట్లో నిప్పు కనిపించింది. ఆటుపైన గ్యాలరీకూడా వుంది. మంటలు వ్యాపించి గుడారం, స్టాండ్‌లు కట్టిన గ్రాళ్లు తెలిపోయాయి. సర్కస్ చెందిన వారిలో ఒకరు మూడుగా ఈ ప్రమాదమును గుర్తించినట్లు తెలుస్తోంది. మంటలను ఆర్పే యత్నములో ఎవరికి పిల్లలు కలిగిలేదు. ఎలాగు జనము అదుర్దాలో ఎటుపరుగెడుతున్నారు ప్రయత్నించారు.

ఈ ప్రమాదానికి తెలియగానే ఏడు అగ్నిమాపక యంత్రాలు, రెండు అంబులెన్సులు వచ్చాయి. ఎంతోకాలం శ్రమపడితేగాని తగ్గలేదు. చీఫ్ ఫైర్ ఆఫీసరు శ్రీ మోహిబర్, బర్లా ఫైర్ ఆఫీసరు శ్రీ యు. నారాయణ అగ్నిప్రమాదపు మంటలను అర్పేపనిని అజమాయిషీచేశారు.

గ్యాలరీలోని జనము కుర్చీలు, బల్లలు పిరి దరిచేసుకుంటూవుంటే ముందు వరుసలోవున్నవారు ఒకవైపు మంటలు మరొకవైపు జనమధ్య ఇరుక్కునిపోయారు. కొంతసేపు అంతా గందరగోళము అయిపోయింది. సర్కస్ అధికారులు, పోలీసులు చాకచక్యముగా వ్యవహరించి వారు బయటపడేట్టు చూచారు. అయితే రద్దీలో కొంతమందికి స్వల్పముగా గాయాలు తగిలాయి.

మంటలు చాలా దూరంవరకు కనిపించాయి దీనిని చూచి వరుగెత్తుకొనివచ్చిన జనమును హద్దులోపెట్టడము దుస్తరమైంది. కాలిపోయిన త్రాళ్లు, దూలాలు, చెల్లాచెదురుగా పడివున్నాయి.

భరీదు అయిన పరికరాలు ధ్వంసమైనట్లు సర్కసువారు తెల్పారు. రాత్రి అంతా పనిచేసి అయినా యథావకారము ఇనాళ ఆట నేస్తామని సర్కస్‌కంపెనీవారు తెలియజేశారు. ఈ సంఘటన భరీదుగా 13 వ తేదీవరకు చేసుకున్న కార్యక్రమం కూడా మారదని చెప్పారు.

ఈ ప్రమాద కారణముగూర్చి దర్యాప్తు జరుగుతోంది. పోలీసు డిప్యూటీ కమిషనర్, ఉప్పరి ఉద్యోగులుచెప్పి పోలీసు ఏర్పాట్లను చూచి సర్కస్ చుట్టూ బందోబస్తు ఏర్పాటు చేశారు.

కుటుంబమంతా, సౌఖ్యమునకు, అందమునకు బట్టలను ధరించుటకు...

వాళ్ళు కొనుక్కొనేవి...

రోహిత్ షర్టింగులు

సాదా లేక గీతలవి

*పాన్‌పొరైతర్

రోహిత్ చీరలు...

రవిక, ఫ్రాక్, ఇత్యాది బట్టలు

చక్కగా నేయబడినవి

అద్భుతముగా తయారైనవి

రోహిత్ మిల్స్ లిమిటెడ్

బోఖ్రా మెహమెదాబాద్, అహమ్మదాబాద్ - 8.

రోహిత్ గ్రూప్ ఎంటర్‌ప్రైజ్

RPY-3

కేవలం విక్స్ వేపొరబ్ మాత్రమే

రొంప జమకూడే మూడుచోట్లా తక్షణం పనిచేస్తుంది

రాత్రికి రాత్రే రొంపను మాపుతుంది

విక్స్ వేపొరబ్ రెండు విధాల పనిచేస్తుంది—రాత్రి అంతా కూడా—మీ ముక్కులోనూ, గొంతులోనూ, ఛాతీలోనూ పని చేసి, మీ రొంప బాధను దూరం చేస్తుంది.

రొంపతొలిచిహ్నాలు కనబడగానే, ముక్కుదిబ్బడ ఎందుకు చేయడం, గొంతు పుండూ, ఛాతీలో భారం, ఈ చిహ్నాలు కనబడగానే, విక్స్ వేపొరబ్ ఉపయోగించండి. కేవలం విక్స్ వేపొరబ్ మాత్రమే రొంప జమకూడే ఈ మూడు చోట్లా అంటే ముక్కూ, గొంతుకా, ఛాతీలలో వేంటనే పని చేస్తుంది, రొంప బాధలను రాత్రికి రాత్రే దూరంచేస్తుంది. నిద్ర పోయే ముందు, విక్స్ వేపొరబ్‌ను, ముక్కు మీదా, గొంతుకమీదా, ఛాతీమీదా, వీపుమీదా బాగా రాయండి. వేంటనే మీకు, విక్స్ వేపొరబ్ చర్మాన్ని చెచ్చగా చేయడం మీకు కనబడుతుంది. అదే సమయంలో మీ సొంత శరీరపు వేడి విక్స్ వేపొరబ్‌ను సత్వరం ఔషధాల ఆవిరిగా మార్చివేస్తుంది. ఈ ఆవిరిని మీరు రాత్రంతా ప్రతిసారి ఊపిరి పీల్చినపుడల్లా లోనికి రీసు కొంటారు. ఈ అద్భుతమైన ద్వివిధచర్య, మీరు నిద్ర పోతున్నంత సేపూ జరుగుతూనే వుంటుంది. రొంప హెచ్చుగా బాధపెడ్తే, ముక్కూ, గొంతుకా ఛాతీలలో ఉపశమనం కలుగజేస్తుంది. ఉదయానికల్లా మీ రొంప చాలా వరకు తగ్గిపోతుంది. మీరు తిరిగి ఆరోగ్యంగా ఆనందంగా వుంటారు.

విక్స్ వేపొరబ్‌ను రొంపజమకూడే ఈ ప్రాంతాలలో మర్దనాచేయండి.



తీవ్రమైన రొంపలకు ఆవిరిలో విక్స్ వేపొరబ్ ఉపయోగించండి

మీరు చేయవలసిందల్లా ఒక చెమ్చాడు విక్స్ వేపొరబ్ పడుగుతున్న నీరుగం గిన్నెలో వేయడం, నెత్తిమీద, పెద్దటు వ్యాలునుగాని, డుప్పటినిగానిముసుగు వేసుకొని పైకిలేచే ఔషధాల ఆవిరిని అనేక నిమిషాలు లోనికి పీల్చండి. ప్రతి ఊపిరితోను ఈ ఔషధాల ఆవిరి బాధకరమైన సైనస్‌ను బయటకు తీసివేస్తుంది. ముక్కు దిబ్బడను దూరం చేస్తుంది. బాగా లోపలవున్న ఊపిరితిత్తుల భారాన్ని తొలగింపచేస్తుంది.





పొదుపుగల ఇంటి సీసా — సాధారణపు సీసా — పొలత్య ఆవు పప్పు దబ్బా

విక్స్ వేపొరబ్

కుటుంబములో ప్రతి ఒక్కరికి — రాత్రికి రాత్రే రొంపను మాపుతుంది.

ఉత్తమ జాతి పశుపోషణకు రైతులు శ్రద్ధచూపాలి

ముదినేపల్లిలో పశువుల ఆసుపత్రికి ప్రారంభోత్సవంచేస్తూ ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, అక్టోబరు 2 : మన రాష్ట్రంలో ఉన్న వివిధ రకాల ఉత్తమ జాతి పశువులను కాపాడుకోవలసి ఉన్నదనీ, ఇందుకు రైతులు పూనుకోవాలనీ నిన్న ఇక్కడికి 40 మైళ్ల దూరంలోని ముదినేపల్లి గ్రామంలో రు 75 వేల ఖర్చుతో నిర్మించిన ఎంబైద్యశాల భవనాన్ని ప్రారంభిస్తూ రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవ రెడ్డి విజ్ఞప్తి చేశారు.

ఈ భవనాన్ని కట్టి తమ తండ్రి శ్రీ చలమయ్య జ్ఞాపకార్థం శ్రీ ఎర్నేని వెంకటేశ్వరరావు ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చారు. పశువుల అనుపత్రికి ఇంత భూమి విరాళం ఇచ్చినవారు మన రాష్ట్రంలో ఇంతవరకు లేరు. బహుశ దేశంలోకూడ చాలా తక్కువ. అయిన ఒక ఎకరం స్థలం కూడా ఇచ్చారు.

సభకు ఆరోగ్యశాఖామంత్రి శ్రీ వై. ఎస్. ఆర్. ప్రసాద్ అధ్యక్షత వహించారు.

మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు, కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పరుచూరి ఏళ్ల చిట్టి, శాసన మండలి ఉపాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. రాజు, శాసన సభ్యుడు శ్రీ బొప్పానా హనుమంతరావు, పాలవళకలక్షీవనరు శ్రీ ప్రభాకరరావు, జిల్లా వెటర్నరీ అధికారి శ్రీ విజయరాజు ప్రభృతులు హాజరయ్యారు.

తొలి నివేదిక సమర్పిస్తూ ఈ గ్రామ పరిసరాలలో పశువ్యాధుల నివారణ, చికిత్స, పశు సంవర్ధాభివృద్ధికి తగు సౌకర్యములు కలిగించాలన్న భావంతో ఈ విరాళం ఇచ్చినట్లు తెలిపారు.

మంత్రి శ్రీ అప్పారావు శ్రీ చలమయ్య చిత్రాన్ని ఆవిష్కరించారు.

మంత్రులకు పంచాయితీబోర్డు స్వాగతం సమర్పిస్తూ, కృష్ణాజిల్లాలో వైద్య, పశువైద్య కళాశాలలను నెలకొల్పవలసిన లక్షణం తోరట.

మొత్తం మంత్రులకు, రాష్ట్ర ఖాదీ గ్రామోద్యోగ సంఘానికు ఏ అధ్యక్షుడు శ్రీ లిమ్మాలెడ్డి వెళ్లని పిల్లలకు వెంకటేశ్వరరావు నూతన ఖద్దరు జుబ్బు 24 లు బహూకరించారు.

శాసనసభలో డిప్యూటీ డైరెక్టరు శ్రీ మహేంద్రజీ పడుతూ పడుతూ మన రాష్ట్రంలో ఈ దఫ్పు పశువుల ఆఖరుకు ప్రతి 25 శాతం మేపో తక్కువ అనుత్పత్తిని వెంకొల్పి విద్యాశాఖ కార్యదర్శి అభివృద్ధికి ఇంత రాష్ట్రంలో ఎంతమంది మన దేశంలోనే లేక పశువులను నియమించవలసి రాష్ట్రాలకు శిక్షణ ఇచ్చామని ప్రసంగంలో ఖర్చుకాగలదని తమముకు వచ్చి 15 పశువులు పనిచేసిందగా కేంద్ర విధానాన్ని 26 వేల పర్యవేక్షకులు పంపింది. ఏ మాటలుకాదు.

కేంద్రం ఇవ్వదలచిన ఆదరణ, ప్రేమ రాష్ట్రానికి వారిగా శిక్షణం, పశువారిలో ఖర్చుపడేది రు 15 లక్షలు ఉంటుంది.

పశువుల 27 వేలు కేసులు, చిన్న రాజవేలు గుజరాత్ 6.ది. దూరంనుంచి చూస్తే 2 లక్షల 70 వే చేసిన పనికార్యం మేపిన 34 వేలు కు వెంకటేశ్వరరావుగారే చేశారు. రాష్ట్రం 1 కన్నా మించిన ఈ కేంద్రం లక్షల 70 అభివృద్ధి కార్యక్రమం చేపట్టడం. పశువుకేంద్రం ఏర్పడి, పరిసర గ్రామాలు 14 కేంద్రంగాగల దనుకుంటున్నాను. లక్ష్యత్వం వచ్చిన తర్వాత చేసికోవలసిన పని, కాని అనుకున్నంత సులభంగా లేదు. డాక్టరులు లేరు, పనులులేవు. కనుక ఎన్నుకున్న ప్రభుత్వాల హయాంలో కూడ ఇవి చేసికోలేక పోటుస్థందుకు కారణం ఉండాలి. శాసన సభ్యులందరికీ రైతు సమస్యలన్నీ తెలుసు. అందరినీ రైతాంగం ఎన్నుకున్నవారే. మరి అలాంటి మనమే అన్నీ ఎందుకు కలుగచేయలేక పోతున్నాం? ఇష్టం లేకనా? లోటు, ఆసుపత్రులు పశుశాలల మొదలైనవి చేసికొనలేక పోతున్నాం. చేసికోవాలన్న ఆకాంక్ష ఉన్నా తగిన స్థోమత లేక పోవడమే ఇందుకు కారణం.

ప్రజాస్వామ్యం మనుగడ: ముఖ్యమంత్రి హెచ్చరిక

పూర్వంఉన్నా పెద్ద ప్రాజక్టులను కోట్లాది ఖర్చుతో— నిర్మించుకుంటున్నాం. విద్యుదుత్పత్తికి కూడ కోట్లాది ఖర్చు చేయవలసి వస్తోంది. ఇవన్నీ మానివేసి, గ్రామాలకు రోడ్లు, మోటార్లనవి వేసికోవచ్చు. కాని దానివల్ల దారిద్ర్యం. పేదతనం నశించదు. రాబోయే తరాలవారికి ఈ ఆస్తిని నేకూర్చి వెడుతున్నాం. 10—25 ఏళ్లు శ్రమపడితే దేశం బాగుపడుతుంది. స్వరాజ్యం వస్తే అన్ని కష్టాలు ఒక్కసారి పోయి, సురాజ్యం వస్తుందనుకున్నాం. కాని సురాజ్యం సిద్ధారణ రైతాంగానికి అందటేయా అన్నది మన లక్ష్యం. దానికోసమే నైసర్గిక వాయకర్షాన కృషి జరుగుతోంది. దేశంలో ఆస్తులను ఉత్పత్తి చేయాలి. పేదవారికి కూడా అవకాశాలు కల్పించుకున్నాం. అందువల్ల తెలివైన వారు పేదరికంతో నిమిత్తం లేకుండా పైకి వస్తారు. మన గమ్యస్థానం ఇంకా చాలా ఉంది. ఇప్పటికే 50 శాతం పేదవారున్నారు. ఈ పద్ధతిని పోనిచ్చి, అందరికీ సమానావకాశాలు నీయాలని సామ్యవాదం కృషి. ప్రజలు కూడా పంచాయితీలు, సమితి, సహకార సంఘాల ద్వారా—నిర్మాణం చేస్తే ప్రభుత్వం 10 సంవత్సరాలలో చేయదలచినవి 4 సంవత్సరాలలో అవుతుంది. పెద్ద పనులను ప్రభుత్వానికి వదలి, గ్రామాలలో పాఠశాలలు నెలకొల్పడం వంటి చిన్న పనులను ఆ గ్రామస్థులే పూర్తి చేసుకోవాలి. దేశం ప్రభుత్వానిదన్న భావం లేకుండా దేశం నాదే అన్న భావంతో ప్రజలు వ్యవహరించాలి. సంస్థలు తాత్కాలం వద్ద, శాశ్వతమైన విద్యుచ్ఛక్తి దేశం పాలిట శాపంగాదే కాని మంచిదికాదు... ప్రజలు మేలుకొని ఉంటే ఇలాంటి అవకాశం రాదు. కనుక మేలుకొని ఉండాలి. అప్పుడే ప్రజాస్వామ్యం నిలబడుతుంది.

శ్రీకాకుళం జిల్లాలో క్షామపరిస్థితులు

రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి: లచ్చన్న విమర్శలు

(స్వకీయ విలేఖరి)

శ్రీకాకుళం, అక్టోబరు 3: నకాలంలో వర్షాలు కురియనందున ఈ ఏడాది శ్రీకాకుళం జిల్లాలో క్షామ పరిస్థితు లేర్పడినవని పార్లమెంటు సభ్యుడు శ్రీ బి. రాజగోపాలరావు చెప్పారు.

ఆయన ఇంకా ఇలా తెలియజేస్తున్నారు: ఈ జిల్లాలో సగటున పడిన వాన 40—50 అంగుళాలకు మించి ఉండదు. ఈ పడిన వర్షము కూడా సకాలంలో కురియలేదు. ప్రజలలో ముఖ్యంగా రైతులలో వర్షానికై ఆతురత ఎక్కువైంది. నీటి సన్నయి ఈ ఏడాది అంతటి అధ్వాన్నంగా ఎన్నడూ లేదు. గనుక చెరువులక్రింది భూములకు, నదీ కాల్వల క్రింది భూములకు నీటిని సరఫరా చేసేందుకుగాను రెవిన్యూబోర్డు సీనియర్ సభ్యుని ఒకరిని నియమించి, తగిన శాశ్వతమైన చర్యలను తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అన్ని చెరువులను మరమ్మతు చేయించాలనీ, ఇరిగేషన్ పనర్లను వెంటనే అభివృద్ధిపరచాలనీ కోరుతున్నాను.''

దాత వెంకటేశ్వరరావుగారి గుణాలను ప్రస్తుతిస్తూ, ఆయన దానం ఆదర్శప్రాయమని, అభినందనలు తెలిపారు.

ఒంగోలు జాతి పశువులు నశిస్తున్నాయంటూ, ''దీనిని రైతాంగం అశ్రద్ధ చేస్తోంది. కొంతమంది రైతులు తమ పిల్లలతో సమానంగా చూసుకుంటారు. పట్టణ విలాసాలకు అలవాటుపడ్డారు, పశువులను పోషించం కొంత తగ్గింది. పుంగనూరు అనలు జాతిని, ఒంగోలు జాతిని మనం కాపాడుకోవలసి ఉంది. మన దేశంలో అనేక జాతుల పశువులున్నాయి. వీటన్నిటినీ ప్రభుత్వం కాపాడలేదు. ప్రజలే ఇందుకు పూనుకోవాలి. ఎలుసంవదంతా నిరర్థకం అయిపోతోంది. వాటి సంఖ్య తగ్గి శక్తి హెచ్చుచేయాలనే ఉద్దేశం. నపిన పద్ధతుల ద్వారా ఉత్తమ జాతి పశువులను హెచ్చు చేయడానికి సాధ్యకాశం ఏర్పడుతోంది.''

ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగ కమిషన్ అధ్యక్షుడు శ్రీ పెద్దిరెడ్డి లిమ్మాలెడ్డికూడా మాట్లాడారు.

అంతకుముందు అంగలూరులో రు 98 వేల ఖర్చుతో నిర్మించబడిన బాలుర ఉన్నత పాఠశాల తమా భవనానికి ముఖ్యమంత్రి శ్రీకారంభోత్సవం జరిపారు.

ఏప్రిల్-జూన్ లలో పంచాయతీ ఎన్నికలు

రాజమండ్రి సభలో పంచాయతీరాజ్ మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి వివరణ

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

రాజమండ్రి, అక్టోబరు 2: ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్య ప్రాంతీయ (కోస్తా జిల్లాల) సమావేశము, ఈ రోజు ఉదయం, రాజమండ్రిలోని నవ భారత గురుకుల భవనంలో, రాష్ట్ర ప్రణాళికలు పంచాయితీ రాజ్య మంత్రి డాక్టర్ మర్రి చెన్నారెడ్డి అధ్యక్షతను ప్రారంభమైనది. ఈ రోజూ—రేపూ సమావేశం అనుభవైక సమీక్షలకూ నృజనాత్మకమైన సూచనల చేయుటకూ జరుగుచున్నది.

రాష్ట్ర పంచాయితీ రాజ్యశాఖ కార్యదర్శి శ్రీ ఎ. కృష్ణస్వామి అయ్యంగార్ సమావేశమును ప్రారంభిస్తూ— అత్మ పరీక్ష— అనుభవములపై సమీక్ష— అభివృద్ధి కరమైన సూచనలు ఈ సభ చేయగలదని ఆశిస్తున్నామన్నారు. చొరవగా— చురుకుగా ప్రయోజనకరమైనవి—ప్రజోపయోగ కార్యాలు పంచాయితీలలో చేయుటకు ఇట్టి ప్రాంతీయ సమావేశాలు ఉపయోగించగలవన్నారు.

తూర్పు గోదావరిజిల్లా పరిషత్తు అధ్యక్షులూ అల్పాన సంఘాధ్యక్షులూ అయిన శ్రీ తోట రామస్వామి ముందుగా స్వాగత మిచ్చారు.

రివెన్యూబోర్డు ప్రధాన సభ్యుడు శ్రీ కె. ఎస్. అనంతరామన్ ప్లానింగు కార్యదర్శి శ్రీ చల్లగళ్ల నరసింహం, బిల్లా పరిషత్తుల అధ్యక్షులు— శ్రీ మాగంటి అంకినీడు (కృష్ణా), శ్రీ అల్లూరి బాపిరాజు (ప. గోదావరి) శ్రీ పాగి సీతారామరాజు (విశాఖ), శ్రీ తోట రామస్వామి (తూ. గోదావరి), శ్రీ కాను వెంగళరెడ్డి (గుంటూరు), శ్రీ వాసిరెడి కృష్ణమూర్తి (శ్రీకాకుళం) తూ. గోదావరిజిల్లా కలెక్టర్ డాక్టర్ రామకృష్ణ వేపావేదికపై నున్నారు.

మంత్రి డాక్టర్ చెన్నారెడ్డి తమ తొలి ప్రసంగంలో— 1964 ఏప్రిల్—మే—జూన్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా పంచాయితీల ఎన్నికలు జరుగనున్నాయనీ, ఈలోగా ఇంత వరకూ అమలులో ఉన్న చట్టమూ—నిబంధనలూ దృష్ట్యా పంచాయితీల పాలనలో గ్రామీణ సౌకర్య సదుపాయాలు విద్య— నీటివనర్లు— వ్యవసాయం. పశుపోషణ— పరిశ్రమల అభివృద్ధి ఉత్పత్తి— రహదార్లు— గ్రామ రక్షణ దళాలు— లేబరు బ్యాంకులూ ఇవి ఎట్లు నిర్వహింప బడుతున్నవో, వీటివల్ల ప్రజలకు ఎంత ప్రయోజనం కల్గిందో, లోపాలు ఏవైనా ఉంటే—ఎక్కడ ఉన్నాయో, అవి లేకుండా చూచుకొనడ మెట్లో, చట్టంలో లోపాలేమున్నవో, నిబంధనలలో మార్పులెట్లు కావాలో, ఇవన్నీ అనుభవనీయులైన ఈ సమావేశ ప్రతినిధుల ముందుగానిని, వారి విలువైన సూచనల గ్రహించదలచామని చెప్పారు. అందుకే రాష్ట్రాన్ని ముందు విభాగాలుగా ప్రాంతీయ సమావేశా లేర్పాట్లు చేశామన్నారు.

ఈ సమావేశం ప్రత్యేకం ఒక వర్గ ప్రాతినిధ్యంతో ఏర్పాటు చేయబడినదని శ్రీ (తూ. గోదావరి)జిల్లా వారాల్క సమావేశానికి బయలుదేరే ముందు తమతో చెప్పటం తనకు బాధ కల్గించిందన్నారు.

కార్య నిర్వాహకోద్యోగులు లేని పంచాయితీలో గ్రూపు పంచాయితీ ఉద్యోగిని నియామకం అవసరమా అన్నది యోచనీయమని చెప్పారు.

ఉద్యోగా లివ్వటంలో సమర్థులైన వ్యక్తి కివ్వక ఆప్టింగు చేసిన తమ వాళ్లున్నారన్న నెపంతో త్రోసివేయడం— సెలవు పెట్టిన టీచర్లు సెలవు అనంతరం పనిలో చేరకుండా ఆటంకాలు కల్పించడమూ— పార్టీ, పార్టీలో ఫలానా వర్గం అనే అండబాటున పరిపాలనలో అప్పుడు పనులు చేయుటమూ విపరీతస్థితులనీ— అదిక్షంతవ్యంగాదని మంత్రి కటువుగా చెప్పారు.

క్రమబద్ధతాయుతంగా పంచాయితీ పాలన గ్రామంలో అందరికీ సుఖమును కల్గించ దానికిగాను ప్రయత్నించినవాడే అది సార్థక మవుతుందన్నారు.

సన్మానాలూ— స్వాగతవక్తాలు పాత బూజుపట్టిన పద్ధతి అంటూ పంచాయితీలు అట్టిని మానుకోవాలన్నారు. ఎక్కడ కక్కుడగల అధికార్లద్వారా ఆయా పనుల నిర్వహణకూ నిర్మాణానికీ ప్రయత్నించాలనీ, అట్లు జరుగనిచో మంత్రికి పేరుగా విజ్ఞప్తి ఇవ్వాలని హితవు చెప్పారు.

భీమవరం మున్సిపల్ ఎన్నికలు

పోటీలేకుండా 12గురిఎన్నిక

భీమవరం, అక్టోబరు 5 : భీమవరం పురపాలక సంఘానికి, ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారిలో 124 మంది అభ్యర్థులు మొన్న తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నందున 12 మంది పోటీ లేకుండా ఎన్నికయినట్లు తేలి పోయింది.

అభ్యర్థిత్వ పత్రాల ఉపసంహరణకు మొన్న ఆఖరి రోజు. పురపాలక సంఘంలోని 28 స్థానాలలో ఈ 12 స్థానాలు పోగా మిగిలిన 16 స్థానాలకు 46 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

పోటీ లేకుండా ఎన్నికయినవారు (శీయులు యల్. పాలారి కోదండరామయ్య, జంపనగారాకి రామరాజు, డా. ఎం. ఎస్. శాస్త్రి, గవర శ్రీమన్నారాయణ, గాలి వెంకటస్వామి నాయుడు, బలిజ అప్పారావు, సుంకర వీరాస్వామి, నమ్ము వెంకట్రామయ్య, వోడ సుబ్బారావు (14 వార్డు), మహమ్మద్ మెహిద్దీన్, మధుసూధనరావు, శ్రీమతి కొలకలూరి నారాయణమ్మ.

భీమవరం అర్బన్ బ్యాంక్

భీమవరం, అక్టోబరు 5 : భీమవరం కో— ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ఎన్నికలు గత ఆదివారం త్యాగరాయ భవనంలో జరిగాయి. బ్యాంకు అధ్యక్షుడుగా శ్రీ నిమ్మల సంపుయ్యనాయుడు, ఉపాధ్యక్షుడుగా శ్రీబి. సత్యనారాయణ, కోశాధికారిగా శ్రీ ఆకుల సత్యనారాయణ, డైరెక్టరుగా శ్రీ తడిమల్ల జగన్నాథరావు ఎన్నికైనారు. శ్రీ యుతులు పెద్దిబొట్ల శ్రీరాములు, మోటుపల్లి మల్లయ్య, చిన్ని అప్పారావు, కర్రా వీరయ్య, మోహనగార్లు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ బ్రహ్మయ్య ఆరోగ్యం

హైదరాబాదు, అక్టోబరు 5: స్వల్ప అస్వస్థతవలన గాంధీ ఆస్పత్రిలో చికిత్సపొందుతున్న ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ గొట్టిపాటి బ్రహ్మయ్యగారు ఇప్పుడు క్రమంగా పూర్తి స్వస్థత పొందుతున్నారు. వారు ఈ నెల 10 వ తేదీన ఆస్పత్రినుండి వస్తారని తెలుస్తున్నది.

నిన్న శ్రీ బ్రహ్మయ్యగారిని ఆస్పత్రిలో డాక్టరువెజవాడగోపాలరెడ్డి, రాష్ట్రమంత్రులు శ్రీయుతులు కాసు బ్రహ్మానందరెడ్డి, సూకల రామచంద్రారెడ్డి, యార్లగడ్డ శివరామప్రసాద్, అలపాటి వెంకట్రామయ్య ప్రభృతులు చూచివెళ్లారు.

వరంగల్ లో టెలిప్రింటర్ సర్వీసు

పోస్టుమాస్టర్ జనరల్ చే ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

వరంగల్, అక్టోబరు 5 : నానాటికి పెరిగిపోతున్న ప్రజావసరాలను తీర్చేందుకు ముఖ్యమైన పట్టణాల మధ్య వార్తా సౌకర్యాలను ఇతోధికంగా అభివృద్ధిపరచే నిమిత్తం తంతి తపాలాశాఖ తీసుకోవలసిన చర్యలన్నీ తీసుకొంటున్నది. అని ఆంధ్ర సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ ఎం. సారంగపాణి గత బుధవారం ఇక్కడ టెలిగ్రాఫ్ ఆఫీసుకు టెలిప్రింటర్ సర్వీసుకు ప్రారంభోత్సవంచేస్తూ చెప్పారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు కలెక్టరు శ్రీ సుబ్బారావు అధ్యక్షత వహించారు. పోస్టుమాస్టర్ జనరల్ తమ ప్రసంగంలో ఇంకా ఇలా చెప్పారు : వరంగల్‌ను సికింద్రాబాద్‌తో కలిపేందుకే ప్రస్తుత పథకం. ఇందువల్ల ఆలస్యము జరుగడం చాలావరకు తగ్గుతుంది.

ముందు ముందు వరంగల్ నుండి విజయవాడకు టెలిప్రింటరు సర్వీసును పెట్టాలని ప్రతిపాదన ఉంది. అయితే ఈ సర్వీసును ఎప్పటినుండి ప్రారంభించేదీ టెలీ కమ్యూనికేషన్ పరికరాలు, టెలిప్రింటర్లు, లభ్యమవడాన్నిబట్టి ఉంటుంది.

వరంగల్‌లో ఆటోమేటిక్ టెలిఫోన్ ఎక్చేంజిని రెండు మూడేండ్లలో ప్రారంభించే ప్రతిపాదన కూడా ఉంది. అయితే అందుకు తగిన స్థలాన్ని సేకరించడము ఒక సమస్యగా ఉంది. ప్రజల, ప్రభుత్వ సహకారంతోనే ఈ సమస్యను పరిష్కరించడం సాధ్యమవుతుంది.. భవిష్యత్ పథకాలను అమలు జరుపడానికి వీలుగా స్థలాలను సేకరించడంలో తంతి తపాలా శాఖకు ప్రజా సంస్థలు తోడ్పడాలి. తంతి తపాలా శాఖకు భిక్షణ పొందిన సిబ్బంది కొరత ఉన్నది.

వరంగల్, సికింద్రాబాద్ నుండి 8 ఛానల్ టెలిఫోన్ కేరియర్ సిస్టమ్స్' సప్రవేశపెట్టడంతో (టంకాల్స్) విషయంలో ప్రస్తుత పరిస్థితి కొంతవరకు మెరుగవుతుంది.

విజయవాడ వద్ద, హైదరాబాద్ దగ్గరగాని తీగ దొంగిలించుకు పోతున్నారు. ఇది తంతి తపాలా శాఖకు ఒక పెద్ద సమస్యగా అయి కూర్చున్నది. రాగి తీగల అవసరాన విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి కూడా తేవడమైనది. ఈ దొంగతనాలను అరికట్టేందుకు ప్రభుత్వము, ప్రజలు తోడ్పడాలి.

వరంగల్ జిల్లాలో నరసంపేట, వరంగల్‌లలో టెలిగ్రాఫ్ ఆఫీసులు ప్రారంభించబడుతవి. ఇందుకు సంబంధించిన పని మంజూరైనది.''

వరంగల్ డివిజన్ పోస్టాఫీసుల సూపరింటెండెంట్ శ్రీ వాసుదేవాచార్యులు అతిథులకు స్వాగతం చెప్పారు. అంతకుముందు కలెక్టరు శ్రీ సుబ్బారావు మాట్లాడుతూ, టెలిఫోను వ్యవస్థ సరిగా పనిచేయడము లేదని వరంగల్ ప్రజలు భావిస్తున్నారని పోస్టుమాస్టర్ జనరల్‌కు తెలియజేశారు.

వైకౌంట్ విమానం శిథిలాల్లో దొంగసొత్తు

అగ్రా, సెప్టెంబరు 28; సెప్టెంబరు 11 వ తేదీన అగ్రా సమీపంలో కూలిన వైకౌంట్ విమానం శిథిలావశేషాల్లో రు 20 లక్షల భీమా చేయబడిన బంగారు గొరికింది. అందులో రెండు చీరలు ఉన్నట్టు పైన వ్రాసియున్నారు, కాని దాని విప్పిచూడగా బకరీర, 160 విదేశీ వాచీలు కనబడ్డాయి. అవి దొంగ సరకని భావిస్తున్నారు.

కాంగ్రెసువారు పదవీ వ్యామోహం త్యజించాలి

సత్సహకారాన్ని పెంపొందించుకోవాలని డా॥ గోపాలరెడ్డి హితవు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, అక్టోబరు 5 : నవభారత నిర్మాణ లక్ష్య సాధనకు కాంగ్రెసువాదులు అధికారవాంఛను త్యజించి, తమలో సత్సహకారాన్ని పెంపొందించుకొని ఇతర రాజకీయ పక్షా లన్నిటికి మార్గదర్శకము కావాలి, అని కేంద్ర మాజీ మంత్రి డా. బెజవాడ గోపాలరెడ్డి విజ్ఞప్తి చేశారు.

జిల్లా, తాలూకా, పట్టణ కాంగ్రెసు సంఘాల సమిష్టి ఆధ్వర్యాన మొన్న పాయంత్రం యిక్కడ గాంధీ పార్కులో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ డా. గోపాలరెడ్డి ఇంకా యిలా అన్నారు :

''కామరాజు పథకము గాంధేయములో ఒక భాగము మాత్రమే. అధికార పదవి పరిత్యాగానికి సత్యాగ్రహము గాంధేయములోని మరో భాగము. సత్యాగ్రహం ప్రారంభించిన ప్రతిసారీ కాంగ్రెసు అదనంగా కొంత బలాన్ని పుంజుకుంటున్నది. కామరాజు పథకంవల్ల కాంగ్రెసుకు, దేశానికి కొంత మేలు కలుగుతుందని ఆశిస్తున్నాను.

సర్వాహింసలపైనే కాంగ్రెసు చరిత్ర అంతా ఆధారపడి ఉన్నది. కోట్ల ప్రజల త్యాగంపై కాంగ్రెసు చరిత్ర నిర్మాణము జరిగింది. వరుసగా మూడు సార్వత్రిక ఎన్నికలలో కాంగ్రెసు ఎన్నుకోబడినది. 15 ఏండ్లకు పైగా కాంగ్రెసుపార్టీ దేశాన్ని పరిపాలించింది. ప్రశంసార్హమైన బలాన్ని చేకూర్చుకున్నది.

పదవులను ఆశించడం, ఆ పదవులను చేజిక్కించుకోవడంలో తప్పు ఏమీ లేదు. కాని, ఈ విషయంలో కృతకృత్యులయిన తరువాత, తమతో పోటీపడిన వారిపట్ల గెలుపొందినవారి వైఖరి న్యాయమైనదిగాను, స్నేహపూర్వకంగాను ఉండాలి. ఓడిపోయినవారు కూడా తమను వోడించినవారి పట్ల ప్రతికారవాంఛతో ఉండరాదు. గెలుపొందినవారికి హృదయపూర్వకమైన సహకార మివ్వాలి.

అధికార వ్యామోహము అన్ని పార్టీలలో ఉంది. కాంగ్రెసువాదులు ఈ అధికార వ్యామోహాన్ని త్యజించి, తమలో సత్సహకారాన్ని పెంపొందించుకోవడం ద్వారా నవభారత నిర్మాణ లక్ష్య సాధనకు, ఇతర పార్టీలకు మార్గదర్శకము కావాలని విజ్ఞప్తి చేస్తున్నాను.''

సభకు శ్రీ పి. వి. సత్యనారాయణరాజు అధ్యక్షత వహించారు. శ్రీ మేడూరి నాగేశ్వరరావు డా. గోపాలరెడ్డిని పరిచయంచేస్తూ ఆంధ్రలో కాంగ్రెసు సంస్థను పునరుజ్జీవింపజేసి, కాంగ్రెసు చరిత్రలో నూతనాధ్యాయాన్ని ప్రారంభించేందుకు డా. గోపాలరెడ్డి పంపబడినా రన్నారు. ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమబోర్డు అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెసు పరిపాలనపై నిర్మాణాత్మకమైన సద్విమర్శ రావాలన్నారు. ప్రత్యర్థి రాజకీయ పక్షాల వైఖరిని తీవ్రంగా విమర్శిస్తూ, ప్రజల దృష్టిలో కాంగ్రెసును అప్రతిష్ఠపాలు చేసేందుకు మాత్రమే ప్రత్యర్థి రాజకీయ పక్షాలు దూషణకు దిగాయన్నారు.

అంతకుముందు డా. గోపాలరెడ్డి, రాష్ట్ర మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగార్లు పట్టణ కాంగ్రెసు కార్యాలయంలో జరిగిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ఉపన్యసిస్తూ, కాంగ్రెసు కార్యకర్తలు తమలోని విభేదాలన్నిటిని విస్మరించి, ఐకమత్యంతో కృషి చేయాలని, బహిరంగ సభల్లో చేసే ప్రసంగాలు మంచిదారిలో పెడుతున్నామా అని ప్రతి ఒక్కరూ హృదయ పరిశోధన చేసుకోవాలని ఉద్బోధించారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కొత్త వెంకటేశ్వర్లు వాయకులకు స్వాగతం చెప్పారు.

రాధాకృష్ణ టాకీలో పట్టణ ముస్లింలు డా. గోపాలరెడ్డికి అల్పాహారవిందు చేశారు. కాంగ్రెసు పంస్థలోను, పరిపాలనా సంస్థలోను ముస్లింలకు తగిన ప్రాతినిధ్యము ఇవ్వటములేదని తెలియజేస్తూ డా. గోపాలరెడ్డికి విజ్ఞాపనపత్రం సమర్పించారు. సభకు షేక్ గాలిబ్ (ఎం. ఎల్. సి) అధ్యక్షత వహించారు. జనాబ్ మహబూబ్‌ఖాన్ స్వాగత పత్రం సమర్పించారు. మస్తాన్, మహబూబ్ ఖాన్‌గార్లు పద్యాలు చదివారు. షేక్ ఖాలిక్ బృందమువారు సంగీత కచ్చేరీ జరిపారు. సత్ప్రవర్తన, సచ్ఛీలాలను పెంపొందించేందుకు ముస్లింలు చేస్తున్న కృషిని డా. గోపాలరెడ్డి ప్రశంసించారు. జనాబ్ ఎం. ఎ. షుక్కూర్ వందన సమర్పణ చేశారు.

రాజమండ్రిలో ప్రాచీన విగ్రహాలు

తవ్వకాల్లో బయల్పడిన వైనం

(స్వకీయ విలేఖరి)

రాజమండ్రి, అక్టోబరు 5 : ఇక్కడ జిల్లా విద్యాశాఖ కార్యాలయం ఆవరణలో సెప్టిక్ టాంకు (రెట్టిన్) నిర్మాణార్థము మొన్న కార్మికులు త్రవ్వుతుండగా మురికి కృష్ణ, గరుడ, గణేశ విగ్రహాలు, దేవతా విగ్రహాలు బయల్పడినవి.

రాజమండ్రి ఒకప్పుడు తూర్పు చాళుక్యుల రాజధాని. ఈ విగ్రహాలను దర్శించేందుకు స్త్రీ పురుషులు తండోప తండాలుగ వస్తున్నారు. 4 అడుగుల లోతుకు త్రవ్వేటప్పటికి ఈ విగ్రహాలు బయల్పడిన పని కార్మికులు తెల్పారు.

గుంటూరులో ప్రాంతీయ కార్యాలయము

రాష్ట్ర ఖాదీగ్రామోద్యోగ బోర్డు చే ఏర్పాటు

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, అక్టోబరు 3 : ఆంధ్రప్రదేశ్ ఖాదీ గ్రామోద్యోగ పరిశ్రమల బోర్డువారు, పరిపాలనను క్రమబద్ధం చేసే దృష్ట్యా రాష్ట్రంలో 6 ప్రాంతీయ కార్యాలయాలను ఏర్పాటుచేశారు.

కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలను ఒక ప్రాంతంగా పరిగణించి, ఖాదీ కార్యక్రమాలను అమలు జరిపేందుకు గుంటూరులో ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. బోర్డు ప్రధాన కార్యనిర్వహణాధికారి శ్రీ ఎల్. మాలకొండయ్య యిటీవల యిక్కడకు వచ్చి ఇక్కడ చేసిన ఏర్పాట్లను తనిఖీ చేశారు. బోర్డు సభ్యుడు శ్రీ మదూరి నాగేశ్వరరావుతో సంప్రతించారు.

రైతులకు చేసే వసతులు వర్తకులకు ఉపయోగం

రాష్ట్రగిడ్డంగుల సంస్థ డైరెక్టరు వెల్లడి

బందరు, అక్టోబరు 3: ''రైతులు పండించిన ధాన్యాన్ని క్రిమి, కీటకాదుల బారినుండి రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గిడ్డంగి కార్పొరేషను 1958 లో ప్రారంభించింది. అసలు రైతులకే ఇది ప్రత్యేకించబడింది. 71 శాతం వ్యవసాయ రైతులకు, 29 శాతం వర్తకులకు కేటాయించారు. ఆచరణలో ఈ అంకెలు తల్లక్రిందయి 70 శాతం వర్తకులే ఈ సంస్థను ఉపయోగించుకోవటం జరుగుతున్నది. రైతులు ఈ సంస్థను ఎందుకు ఉపయోగించుకోవటం లేదో ఇప్పుడు ఈ సంస్థకు చెందిన సంఘం పరిశీలిస్తున్నది. రైతులంతా ఈ సంస్థ ఉపయోగాలను గురించి ఆయా పంచాయితీల సమితులు తగు ప్రచారము చేయటము ఎంతైనా అవసరము. జిల్లా పరిషత్తు స్టాండింగ్ కమిటీ సమావేశానికి ఈ సంస్థ స్థానికాధికారిని పిలిపించి సంస్థను గురించి సమగ్ర సమాచారం, ఆశయాలు తెలుసుకోవటానికి అవకాశం ఉంది. స్థానిక నాయకులు ఇందుకు గడ్డగా పూనుకుని రైతులలో ప్రచారం చేసేందుకు ఇది ఉపయోగిస్తుంది'' అని రాష్ట్ర గిడ్డంగి సంస్థ మేనేజింగు డైరెక్టరు శ్రీ పీర్జాదా అన్సూర్ బేగ్, ఇక్కడ కృష్ణాజిల్లా వాణిజ్య మండలి ప్రత్యేక సమావేశంలో ప్రసంగిస్తూ చెప్పారు.

వారు ఇంకా యిలా చెప్పారు : ''30 హామీల క్రింద ఈ సంస్థ శాఖ పని ప్రారంభించి, బందరు ప్రధాన కేంద్రంగా, 6 ఉపకేంద్రాలలో ఆశించిన ఫలితాలు సాధించటమే గాక, ఈ జిల్లాలో మొదట గుడివాడ, రెండవ స్థానం బందరు సంపాదించాయి. సంస్థకు లాభాలు రాకపోయినా, నష్టంలే

ఈ ఏడు అదనంగా ప్రాథమిక ఉపాధ్యాయుల నియామకం

రాష్ట్రాలకు మరో రు 2 కోట్లు ఇవ్వడానికి కేంద్రప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, అక్టోబరు 5: వర్తమాన ఆర్థిక సంవత్సరంలో కొత్తగా మరికొందరు ప్రాథమిక ఉపాధ్యాయులను నియమించడానికిగాను రాష్ట్రప్రభుత్వాలకు అదనంగా రు 2 కోట్లు సహాయం చేయాలని కేంద్రప్రభుత్వం నిశ్చయించింది.

1963-64 లో రాష్ట్ర ప్రణాళికలలో ప్రాథమికోపాధ్యాయుల నియామకం పద్దుపై ఇప్పటివరలో వాగ్దానంచేసిన మొత్తముకాక ఖర్చు దవ్వడంలేదు ఈ రెండుకోట్లు అదనం.

కేంద్రం ఇచ్చే రు 2 కోట్లుగాక, రాష్ట్రప్రభుత్వాలుకూడా రెండుకోట్లు ప్రత్యేకించాలి. అంటే కొత్తగా ప్రాథమిక ఉపాధ్యాయుల నియామానికై ఈఏడు మొత్తం 4 కోట్లు ఖర్చు పెడతారన్నమాట.

ఉపాధ్యాయుల నియామకం సందర్భంలో నిర్లక్ష్యంచేసి అడవారికి ప్రాధాన్యం ఇవ్వాలని రాష్ట్రప్రభుత్వాలను కేంద్రం కోరింది.

1963-64 కు గాను తోడ్పడ కేటాయించిన డబ్బు ఏమాత్రం తగ్గించకుండా, ఇప్పుడున్న ప్రాథమిక ఉపాధ్యాయులుకూ అదనంగా ఉపాధ్యాయులను నియమిస్తేనే కేంద్రం నుండి రు 2 కోట్లు రాష్ట్రాలకు లభిస్తుందన్న ఒక షరతుకూడా ఉంది.

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాంతానికి బడియీడు కలిగి బడికి వెళ్లకుండా ఉన్న పిల్లల సంఖ్యను ఆధారంగా తీసుకుని రాష్ట్రంవారీగా కేంద్రం డబ్బు కేటాయించింది. ఒక్కొక్క రాష్ట్రానికి నిర్ణయించిన గరిష్ట పరిమితి మించకుండా అయ్యే ఖర్చులో సగం కేంద్రం భరిస్తుంది.

ఉత్తర ప్రదేశ్‌లో బడికి వెళ్ళకుండా ఉన్న పిల్లలసంఖ్య గరిష్టంగా (53.78 లక్షలు) ఉన్నందున కేటాయింపులలో అధిక మొత్తం-50 లక్షల 57 వేలు, ఉత్తర ప్రదేశ్‌కు ఏర్పాటైంది. బీహార్‌లో బడికి వెళ్లని పిల్లలసంఖ్య 26½ లక్షలు. కేటాయింపు 24 లక్షల 93 వేలు.

కేరళలో 6-11 ఏళ్లు ఈడుగల పిల్లలందరూ బడులలో చేరనందున, ఆ రాష్ట్రానికి ఈ డబ్బు కేటాయించలేదు.

కేరళ మినహా తతిమ్మా రాష్ట్రప్రభుత్వాల విద్యాశాఖల కార్యదర్శులు, అదనంగా తమ రాష్ట్రంలో ఎంతమంది ప్రాథమిక ఉపాధ్యాయులను నియమించదలచిందీ, తమ తమ రాష్ట్రాలకు కేటాయించిన దానిలో ఎంత ఖర్చుకాగలదని తామనుకుంటున్నదీ, త్వరలో తెలుపవలసిందిగా కేంద్ర విద్యామంత్రిత్వశాఖ సర్క్యులర్ పంపింది.

కేంద్రం ఇవ్వదలచిన రెండు కోట్లు రాష్ట్రాలవారీగా కేటాయింపులాబివరం ఆంధ్రప్రదేశ్ రు 15 లక్షల 6 వేల, అస్సాం 50 లక్షల 27 వేలు బీహార్ 24 లక్షల 93 వేలు గుజరాత్ 6 లక్షల 41 వేలు, కాశ్మీర్ 2 లక్షల 70 వేలు, మధ్యప్రదేశ్ 20 లక్షల 34 వేలు మద్రాస్ 7 లక్షల 71 వేలు మహారాష్ట్ర 11 లక్షల 70 వేలు, మైసూరు 8 లక్షల 76 వేలు, ఒరిస్సా 7 లక్షల 64 వేలు పంజాబ్ 11 లక్షల 56 వేలు రాజస్థాన్ 14 లక్షల 68 వేలు ఉత్తరప్రదేశ్ 50 లక్షల 57 వేలు, పశ్చిమబెంగాల్ 12 లక్షల 67 వేలు.

పంజాబులో రాష్ట్రపతి పాలన?

న్యూఢిల్లీ, అక్టోబరు 5: పంజాబ్‌లో ఏర్పడిన విషమ పరిస్థితికి పరిష్కారమార్గంగా రాష్ట్రపతి పాలనను విధించవలసిన ఆవశ్యకతనుగురించి భారత ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి సర్దార్ ప్రతాప్‌సింగ్ కైరాన్‌పై సుప్రీంకోర్టు చేసిన విమర్శల దృష్ట్యా యీరకమైన చర్య అవసరమని భావించినట్లు తోస్తుంది.

శ్రీ కైరాన్‌పై ప్రధానంగా చేయబడిన అలోపణ - పరిపాలన బాధ్యతా సంచేయబడ్డదనీ, వైతికస్థాయి దెబ్బతిన్నదనీ, కాబట్టి పరిపాలనావ్యవస్థను పునరుజ్జీవింప చేయటానికి గట్టిచర్య ఒకటి అవసరమనీ సూచించబడ్డది. శ్రీ కైరాన్ రాజీనామాచేసేపక్షంలో కామరాజ్ పథకాన్ని అమలుజరిపినట్లు అవుతుందనిగూడా యిక్కడి రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు. శ్రీ కైరాన్ అప్పుడు పార్టీపనికి కృషిచేయవచ్చునని వీరు సూచిస్తున్నారు. తరువాత ఎన్నిక ఏదైనా జరిగినప్పుడు తాను పోటీచేసి తగినంత సంఖ్యాబలంతో తిరిగి ఎన్నిక అయితే అప్పుడు మళ్ళీ మంత్రిపదవ్గాన్ని దీర్చాటుచేయటానికి ఎలాంటి అభ్యంతరమూ ఉండదని వీరి భావం.

దీనివల్ల శ్రీ నెహ్రూ, ఆయనను రాజీనామాచేయమని అడుగవలసిన సంకట పరిస్థితి గూడా చప్పుతుంది. శ్రీ కైరాన్ నాయకత్వములో ప జాబ్ గొప్ప అభివృద్ధి సాధించిందని, ప్రధానమంత్రి యిటీవలనే ఆయనకు బోర్డు అర్పించివున్నారు.

వాతావరణం

మద్రాస్, అక్టోబరు 5: రేపుపొయంద్రంలోగా వర్షపాతము కోస్తా ఆంధ్రప్రదేశ్‌లో స్వల్పముగాను, రాయలసీమ మద్రాసుప్రాంతాలలో మెరుగుగాను కురుస్తుందని తెలుగులో వాతావరణం పొడిగా వుంటుందని. మద్రాసులో పొయంద్రంలో ఇటీవలి రెండు జల్లులు పడవచ్చును.

కేంద్ర ఇరిగేషన్, విద్యుత్‌శాఖామంత్రి డాక్టర్ కె. ఎల్. రావు సెప్టెంబరు 30 న నెల్లూరుకువచ్చి మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి, రాష్ట్రవిద్యుచ్ఛక్తి మండలిఅధ్యక్షులు శ్రీ జె. వి. నరసింగరావుగార్లతో కలిసి థర్మల్ స్టేషన్‌ను సందర్శించారు. శ్రీ గునుపాటి రామచంద్రారెడ్డి వారికి స్వాగతం చెప్పారు.

ఇంకో బౌద్ధ యతివ్యతి

సైగాన్‌లో అగ్నికి బిక్షువు ఆహుతి

సైగాన్, అక్టోబర్ 5: నేటిమధ్యాహ్నం ఒక బౌద్ధ భిక్షువు సైగాన్ మార్కెట్‌కు ఎదురుగా తన్నుతాను స్వయంగా అగ్నికి ఆహుతిచేసుకున్నారు.

ఈ భిక్షువు ఒక కారులోవచ్చి మార్కెట్ దగ్గర దానినుంచి దిగి, శరీరంపై పెట్రోలు పోసుకొని, ఇతరులువచ్చి రక్షించే వ్యవధిగూడా లేకుండా నిప్పు ముట్టించుకొని, ఆ అగ్నికి ఆహుతియైనాడు.

ఇతడు చిన్నవయస్సువాడు. నిప్పు అంటుకున్న కొద్దినిమిషాలలోనే మరణించాడు ఆ తర్వాత అక్కడ రాకపోకలన్నీ బంద్ అయిపోయినాయి.

డాక్టర్ సుకర్నో

న్యూఢిల్లీ, అక్టోబరు 4: ఇండోనేషియా అధ్యక్షుడు డా. సుకర్నో, వచ్చే సంవత్సరం భారతదేశం సందర్శించ వచ్చునని కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి డా. సుశీలా నయ్యర్ సూచించారు.

ఇండోనేషియాలో వదిరోజుల పర్యటనను ముగించుకొని ఆమె నేడిక్కడికి తిరిగివచ్చారు.

డా. సుకర్నోతోపాటు ఇండోనేషియా ఆరోగ్యశాఖ మంత్రి డా. సత్రియో గూడా భారత పర్యటనకు రావచ్చునని ఆమె తెలియజేశారు.

బాండుంగ్‌లోని పజ్ జరన్ విశ్వవిద్యాలయానికి భారతదేశం ఆధ్వర్యం ఆమె కొన్ని శిల్ప పరికరాలను బహూకరించారు.

జర్మన్ గూఢచారి విమానం దింపివేత

ప్రేగ్, అక్టోబరు 4: పశ్చిమ జర్మనీ గూఢచారి విమానం ఒకటి నిన్న జెక్ భూభాగంపై తిరుగుతుండగా దాన్ని క్రిందకు దిగేట్లు జెక్ విమానాలు చర్యలు తీసుకున్నవి. ఆ సందర్భంలో దాని చోదకుడు మరణించాడని జెక్ వార్తాసంస్థ "పెటిక" తెలిపింది. సెప్టెంబరు 23 న కూడా ఇలాగే భూభాగాన్ని అతిక్రమించగా నిరసన తెలుపడం జరిగింది.

లడక్ నిస్సైనిక మండలంచైనాదట

భారతీయులను అడుగు పెట్టనివ్వబోమని పెకింగ్ బెదరింపు

హాంకాంగ్, అక్టోబర్ 5: లడక్‌లోని నిస్సైనికమండలం తమకు చెందిన ప్రాంతమని పేర్కొంటూ, క్రితం ఏడాది సంఘర్షణలో చనిపోయిన వారి అంత్యక్రియలు జరిపేందుకు భారతీయులెవరినీ ఆ మండలంలోకి అడుగు పెట్టనిచ్చేది లేదని కమ్యూనిస్టు చైనా హెచ్చరించింది.

అంత్యక్రియలన్న పేరంతో చైనాప్రాంతంలోని సంగతి సందర్భాలు తెలుసుకోవాలని భారతీయ సైనికులు వేస్తున్న ఎత్తుగడలకు చైనా ప్రభుత్వం ఏమాత్రం అవకాశమివ్వనిని క్రితం గురువారంనాడు బీజింగ్ వార్తాసంస్థ ప్రకటించింది.

నిరుడు యుద్ధంలో మరణించిన భారతీయ సైనికులను చైనాసరిహద్దు రక్షకులు ఏనాడో పాతిపెట్టారనికూడా ఈ వార్తాసంస్థ వెల్లడించింది.

పుదుచ్చేరి ఉప ఎన్నికలు

మూడు స్థానాలలోనూ కాంగ్రెస్ విజయం

పుదుచ్చేరి, అక్టోబరు 5: పుదుచ్చేరి శాసనసభకు నిన్న జరిగిన ఉప ఎన్నికలు మూడింటిలోనూ కాంగ్రెసే విజయం సాధించింది.

మొత్తం 39 స్థానాలుగల శాసనసభలో పార్టీ బలాలు ఇప్పుడు ఈ విధంగా వున్నాయి: కాంగ్రెస్-26, ప్రజాసంఘటన్-10, ద్ర. మో. పార్టీ-1, స్వతంత్రులు-2.

యాత్రాభివృద్ధి సమావేశం

హైదరాబాదు, అక్టోబరు 5: పర్యటకశాఖమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యాన అక్టోబరు 11 నుంచి 14 వరకు హైదరాబాదులో ఇలాగే యాత్రాభివృద్ధి సమావేశానికి హాజరవుతారు.

సమావేశాల డైరెక్టరు శ్రీ నరేంద్ర లూథర్‌కూడా సమావేశానికి వెడతారు.

హిందూస్తాన్ యంత్ర పరికరాల 3 వ ఫ్యాక్టరీ

బెంగుళూరు, అక్టోబర్ 5: పంజాబ్ రాజధాని చండీగర్ సమీపంలోని పింజోర్‌లో నెలకొల్పబడిన, హిందూస్తాన్ మెషీన్ టూల్స్ లిమిటెడ్‌వారి మూడవ ఫ్యాక్టరీలో ఈనెల 1 వ తేదీనుండి ఉత్పత్తి ప్రారంభమైనదని తెలుస్తున్నది.

ఈ ఫ్యాక్టరీకి ఈనెల 23 న ప్రధాని నెహ్రూ అధికారరీత్యా ప్రారంభోత్సవం చేస్తారని తెలిసింది.

స్వయంపాలిత దేశంగా గాంబియా అవతరణ

బాథర్స్ట్, అక్టోబరు 4: నేటి అర్ధరాత్రి రెండు ఝాములు గడిచిన అనంతరం నుంచి గాంబియా స్వయంపాలిత దేశం అయిపోయింది. ఈ సందర్భంలో జరిగిన ఉత్సవాలలో మాట్లాడుతూ ప్రధానమంత్రి శ్రీ డేనిడ్ జవారా, తాను ఇక త్వరలో దేశానికి స్వాతంత్ర్యం సంపాయించడంకోసం కృషి చేయగలమని ప్రకటించారు.

'కాంగ్రెస్‌వాది'కే కాంగ్రెస్‌లో స్థానం

దక్షిణ, వామపక్షాలకు తావులేదని జగజీవన్ రామ్ ఉద్ఘాటన

బగాద్రి (పంజాబు), అక్టోబరు 4: కాంగ్రెస్‌లో దక్షిణపక్షం, వామపక్షం అనే వాటికి తావు లేదనీ, సంస్థ ఆశయాలను అనుసరించే 'కాంగ్రెస్‌వాది'కే అందులో స్థానమనీ, ఇతరులు దాని మంచి నిర్క్షమించాలనీ కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డు సభ్యుడు శ్రీ జగజీవన్‌రామ్ అన్నారు.

స్థానిక కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ఉపన్యసిస్తూ, శ్రీ జగజీవన్‌రామ్ కాంగ్రెస్ ఈనాడు యుగ సంధిలో ఉన్నదన్నారు. నిజాయితీపరులు అందులో నిలవటమో, లేక అవకాశవాదులు వారిని నెట్టగొట్టటమో జరగవలసి ఉన్నది. దీని కంతటికీ మూలం కాంగ్రెస్ ప్రజలతో సంబంధాన్ని పూర్తిగా కోల్పోవటమే. కాంగ్రెస్‌వారు ప్రజల కష్టనిష్ఠురాలను తెలుసుకొని వాటిని తీర్చటానికి ప్రయత్నించటం మానివేశారు. ఆ విషయంలో ఎటువంటి ఆసక్తీ చూపించటంలేదు. నాల్గడాల సభ్యులను చేర్చించటం, ఎన్నికలు జరపటం, ప్రముఖులుపోస్తే సత్కార సభలు ఏర్పాటు చేయటం ఇదే పనిగా గడుపుతున్నారు. ప్రభుత్వ కార్యకలాపాలు నిరాపేక్షే కార్యక్రమమేమీ కాంగ్రెస్ చేపట్టకపోవటం నిరాకరం కాబట్టి కాంగ్రెస్‌వాదులు జనంలోకి పోవాలి. పోయి అన్ని వర్గాలవారితో సంబంధం పెట్టుకోవాలి. వారి కష్టనిష్ఠురాలను తెలుసుకొని నివారించటానికి కృషి చేయాలి.

కాంగ్రెస్‌లోకి యువక రక్తం రావటం లేదని కొందరంటారు. రాకపోవటమేమి వస్తూనేవుంది. దాని ఆయుర్గులు వస్తేంటనే తమకు ఉన్నత పదవులూ, ఉద్యోగాలూ కావాలంటున్నారు. అందుకు అర్హత గడించి, అనుభవజ్ఞులయిన వారి స్థానాలను పహించేందుకు కొంత కాలం ఓర్చి వుండటానికి కూడా వారు బద్ధకపడుతున్నారు. అదే వచ్చిన చిక్కు అని శ్రీ జగజీవన్ రామ్ అన్నారు.

విషాహారం వల్ల 67 మందికి రుగ్మత

బరోడా, అక్టోబర్ 5: బరోడా విశ్వవిద్యాయానికి చెందిన స్త్రీల హాస్టల్‌లో విషాహారం మూలంగా రోగగ్రస్తులైన 67 మందిని ఆస్పత్రిలో చేర్చారు. వారికి చికిత్స జరుగుతున్నది.

తగాదాకు ముందు చైనాకు రష్యా చేసిన సహాయం

మాస్కో విశ్వవిద్యాలయ ఆచార్యుని వివరణ

మాస్కో, అక్టోబరు 5: 1949 నాటి చైనావిప్లవం తరువాత పదినంవత్సరాలలో సోవియట్ యూనియన్, చైనాకు పదివేలమంది నిపుణులను పంపించింది. చైనా ఆర్థికవ్యవస్థ, తన కాళ్ళపీద నిలబడగలిగేటట్లు చేయటంకోసం సోవియట్ యూనియన్‌లో వీరిని పంపింది.

మాస్కో విశ్వవిద్యాయంలో చారిత్రకోపన్యాసకులు శ్రీ మిఖైల్ కపిత్సా ఆదివారం నేడు బయటపెట్టారు.

చైనా సాధించిన విజయాలలో వాటాభాగం, సోవియట్ యూనియన్‌తోను తదితర సోదర దేశాలతోను సహకరించి పనిచేయటం ద్వారా సాధించినదేనని, చైనా రిపబ్లిక్ అవతరించటం లోనే, స్థిరపడ్డ, పరస్పరసహాయాలు సంబంధించి సరిగ్గా ఒక రుజుమార్గం సోవియట్ యూనియన్, చైనాతో సంతకాలు చేసిందని, శ్రీ కపిత్సా తెలిపారు. "చైనా పీపుల్స్ రిపబ్లిక్. 14 సంవత్సరాల చరిత్ర" అనే శీర్షికతో 'మాస్కో న్యూస్' పత్రికలో వ్రాసిన ఆంగ్ల వ్యాసంలో ఆయన యీ విషయాలు వెల్లడించారు.

చైనాకు రష్యాచేసిన సహాయాన్ని వివరిస్తూ చైనాలో సోవియట్ సహాయంతో 200 ఫ్యాక్టరీలు, తదితర ప్రాజెక్టులు నిర్మించబడ్డట్లు ఆయన పేర్కొన్నారు.

ఎనిమిదివేలమంది చైనా ఇంజనీర్లు, నిపుణులు సోవియట్‌యూనియన్‌లో శిక్షణపొందారనీ, అయిదువేలమంది చైనా యువకులు రష్యాలో ఉన్నతవిద్య అభ్యసించారని గూడా శ్రీ కపిత్సా, తమ వ్యాసంలో వ్రాశారు.

1958 నుంచి ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమానికి వ్యతిరేకమైన విధానాన్ని చైనా కమ్యూనిస్టు నాయకులు అనుసరించసాగారనీ చైనా నాయకులు యీ విధానం, అంతర్జాతీయ రంగంలో చైనాకు తలవంపులు తెస్తున్నదనీ గూడా శ్రీ కపిత్సా అన్నారు.

తేలిక షరతులపై పెట్టుబడి: బడుగు రాజ్యాలవారి విజ్ఞప్తి

ఆసియా, ఆఫ్రికాల్లో ప్రపంచ బ్యాంకు ఆఫీసుల ఏర్పాటుకు ఫిలిప్పీన్స్ సూచన

వాషింగ్టన్, అక్టోబరు 3: ప్రపంచబ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి తాలూకు వార్షిక సమావేశాల్లో నేడిచట బడుగురాజ్యాలు పెట్టుబడిదారీ రాజ్యాలకు విజ్ఞాపనలుచేస్తూ అభివృద్ధి పెట్టుబడిని సులభమైన షరతులపై అందచేయాలని ఆఫ్రికా-ఆసియారాజ్యాలు పారిశ్రామికవంతమైన రాజ్యాలను కోరాయి.

తమ వ్యాపారషరతులు మెరుగుకావటం కన్నా అన్యాయంగా తయారవుతున్నాయని పెక్కుదేశాలవారు నొక్కిచెప్పారు.

బడుగుదేశాలు ఎగుమతులవల్ల ఆర్జిస్తున్న ద్రవ్యం సర్వసామాన్యంగా తగ్గుముఖాన్ని చూపిస్తున్నదని, సరిసమాన షరతులపై రెండువేపులనుండి వ్యాపారం జరిగితేనేప్ప బడుగుదేశాల ఆర్థికాభివృద్ధి వేగం పెరగజాలదని పాక్ ఆర్థికమంత్రి శ్రీ మహ్మద్ షోయబ్ అన్నారు.

ఘనా వ్యాపార, ఆర్థికమంత్రి శ్రీ గోల్, గినీ సెంట్రల్‌బ్యాంకు గవర్నర్‌కూడా పెట్టుబడిదారీ రాజ్యాలకు విజ్ఞప్తులు చేశారు.

అభివృద్ధి చెందుతున్న పెక్కురాజ్యాలలో నిధులు లేకపోవటంకన్నా సాంకేతికులు లేకపోవటమే పెద్ద అవరోధంగా ఉన్నదని ఫిలిప్పీన్స్ నేషనల్ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ రఫేల్ రెక్టో అన్నారు. ప్రపంచ బ్యాంకు ఆఫ్రికా, ఆసియాల్లో రెండు ప్రాంతీయ కార్యాలయాలను నెలకొల్పాలని వారు సూచించారు.

పెక్కు ఆఫ్రికన్ రాజ్యాల ప్రతినిధులు దక్షిణాఫ్రికా పోర్చుగల్ విధానాలను ఖండించారు. జాతి వివక్షణ, వేరుబాటు తత్వాలను చూపించే రాజ్యాలకు ప్రపంచ ఆర్థిక సంస్థలు సహాయాన్ని నిలిపివేయాలని ఇథియోపియా ప్రతినిధిసేన విజ్ఞప్తిని వారు బలపరిచారు.

దీనిపై వ్యాఖ్యానించమని రాయిటర్ విలేఖరి కోరగా దక్షిణాఫ్రికా ఆర్థికమంత్రి డా. థియోఫిలస్ డాంగోస్, ఈ ద్రవ్యనిధి నియమాల ప్రకారం రాజకీయ వ్యవహారాలపై చర్చ నిషేధమని, ఆ నియమాలను తాము ఉల్లంఘించదలచుకోలేదని జవాబిచ్చారు.

ప్రగతి దేశాల అవసరాలు

రిజర్వు బ్యాంకు గవర్నరు సూచన

వాషింగ్టన్, అక్టోబరు 2: అంతర్జాతీయ చెల్లింపుల విధానానికి సవరణలను రూపొందించడంలో ప్రగతి దేశాల అవసరాలను, పారిశ్రామిక దేశాలు గుర్తించాలని భారత రిజర్వుబ్యాంకు గవర్నరు శ్రీ పి. సి. భట్టాచార్య కోరారు.

ప్రస్తుత ద్రవ్య వ్యవస్థను అభివృద్ధి పరచటానికిగాను అంతర్జాతీయ ద్రవ్యనిధి, పది పారిశ్రామిక దేశాల పరిశీలక బృందము నిర్వహించనున్న పరిశీలనల పట్ల భట్టాచార్య హర్షం వెలిబుచ్చారు.

ఈ విషయంలో పూర్తిగా తోడ్పడటానికి, ప్రపంచ ప్రజల ప్రతినిధిగా యూనిధికి ప్రత్యేక బాధ్యత ఉన్నదని ద్రవ్యనిధి సర్వ ప్రతినిధి సమావేశంలో ప్రసంగిస్తూ భారత రిజర్వు బాంకు గవర్నరు విశదం చేశారు.

వ్యవసాయ కార్యక్రమాలకు ముఖ్యంగా కామన్వెల్తులోని ప్రగతిదేశాలకు పెద్ద ఋణాలు యివ్వవలసిన అవసరాన్ని గురించి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ గవర్నర్ లార్డ్ క్రోమర్ అంతర్జాతీయ ద్రవ్యనిధి, ప్రపంచ బ్యాంకు సమిష్టి సమావేశంలో నొక్కి చెప్పారు.

వ్యవసాయము, పరిశ్రమలు, విద్యాయీ మూడు రంగాలకు పెద్దఋణాలు యివ్వటానికి సంబంధించిన ప్రతిపాదనపై ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ జార్జి ఉడ్స్ క్రిందటి సోమవారంనాడు వివరించి ఉన్నారు.

కామన్వెల్తు ప్రగతి దేశాలకు యీ ప్రతిపాదన చాలా ముఖ్యమైనదిగా లార్డ్ క్రోమర్ నేడు అభిప్రాయపడ్డారు.

అంతర్జాతీయ అభివృద్ధిసంఘానికి ఎక్కువ ద్రవ్యం చేర్చించటానికి బ్రిటన్ సిద్ధంగా ఉన్నదని ఆయన అన్నారు.

బీదదేశాలకు యిచ్చే పరపతి నిబంధనలను సులువు చేయవలసిందిగా అమెరికా పరాయ దేశాంగమంత్రి శ్రీ జార్జిబాల్ విజ్ఞప్తి చేశారు.

ఇచ్చి పుచ్చుకొనే దేశాలమధ్య యింకా ఎక్కువ సంప్రదింపులు అవసరమని ఆయన సూచించారు.

అంతర్జాతీయ ద్రవ్యవిధానాన్ని, దాని పరపతి సౌభాగ్యయొక్క భవిష్యత్ అవసరాలను మొత్తంగా పరిశీలించటానికి నిర్ణయించినట్లు పది పాశ్చాత్య పారిశ్రామికదేశాలు నేడొక ప్రకటన చేశాయి.

రిజర్వునిధులు, అదనపు పరపతి పదుపాయాల భవిష్యత్ అవసరాలు ఎంత మొత్తంలో ఏ స్వరూపంలో ఉండేదీ యీ పరిశీలన సూచించాలని యీ పది దేశాలు పేర్కొన్నాయి.

ఈ పది దేశాలు: బ్రిటన్, అమెరికా, బెల్జియమ్, కెనడా, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, జపాన్, నెదర్లాండ్స్, స్వీడన్.

కామరాజు పథకంపై కలకత్తా ఉదంతం

నెహ్రూతో మంతనాలకు పాటిల్ సన్నాహం

న్యూఢిల్లీ అక్టోబరు 4: అక్టోబరు 8 న కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీబోర్డు సమావేశం జరగడానికి ముందు శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రధానమంత్రి శ్రీ నెహ్రూను కలుసుకొని, కలకత్తాలో తాను కామరాజ్ పథకాన్ని గూర్చి ఇచ్చినవున్న ప్రసంగం వ్యవహారాన్ని గూర్చి మంతనాలు సాగించరని తెలియ వస్తున్నది.

కాంగ్రెస్ కేంద్ర పార్లమెంటరీ బోర్డులో శ్రీ పాటిల్ గూడా సభ్యులు అందువల్ల అక్టోబరు 8 సమావేశంలో పాల్గొనడానికి ఆయన ఢిల్లీ వస్తున్నారు. కనుక, కలకత్తాలో తాను చేసివున్న ప్రసంగంపై తన స్వంత అభిప్రాయం ఏమిటో ఆయన అక్టోబరు 7 న శ్రీ నెహ్రూకు వివరించి చెప్పగలరని తెలుస్తున్నది.

సెప్టెంబరు 30 న జరిగిన అధిష్ఠాన వర్గం సమావేశంలో శ్రీ పాటిల్ కలకత్తా ప్రసంగాన్ని గూర్చి చర్చించాలని కొందరు కోరారు. కాని ప్రధానమంత్రి శ్రీ నెహ్రూ, శ్రీ ఎస్. కె. పాటిల్‌తో ఈ వ్యవహారాన్ని గూర్చి చర్చించిన అనంతరం, ఈ చర్చ జరగడం బాగుంటుందని అప్పుడు అధిష్ఠాన వర్గం నిర్ణయించింది.

త్వరపడి విమర్శించడం తగదని మొరార్జీ సలహా

ఆగ్రా, అక్టోబరు 4: "కామరాజ్ పథకం వల్ల ఒనగూడింది ఏమిటి అని అంచనా వేయడానికింకా తగినంతకాలం గడవలేదు. కాబట్టి, అప్పుడే త్వరపడి కాంగ్రెస్‌వారు ఆ పథకాన్ని విమర్శించడం విజ్ఞతకాదు" అని పార్లమెంటరీ బోర్డు సభ్యుడు శ్రీ మొరార్జీదేశాయ్ హెచ్చరించారు.

నిన్నరాత్రి ఇక్కడ కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, కాంగ్రెస్ పునరుజ్జీవన ప్రయత్నంలో కామరాజ్ పథకం కేవలం ఒక ప్రయోగం వంటిది. ప్రజలకు దూరమైపోయిన కాంగ్రెస్‌ను తిరిగి ప్రజలకు సన్నిహితం చేయాలనే ఈ పథకం ఉద్దేశం."

అయితే ఈ పథకం ఇంద్రజాలం వంటిది కాదు. అమాంతం ఏవేవో అద్భుతాలు జరుగుతాయనుకోవడం భ్రమ. కాంగ్రెస్ నెదుర్కొంటున్న సమస్యలను వాస్తవిక దృష్టితో పరిష్కరించాలని తలపెట్టిన ఈ పథకాన్ని అదే దృష్టితో పరిశీలించాలి" అని శ్రీ మొరార్జీ అన్నారు.

కామరాజ్ పథకంపై శ్రీ ఎస్. కె. పాటిల్ ప్రకటనల సంగతి ప్రస్తావించి, వ్యక్తిగతంగా పాటిల్‌ను విమర్శించి, ఆయనపై ఆరోపణలు వేసేబదులు, ఆయన అభిప్రాయాలేమిటో వివరంగా చెప్పవలసిందిగా ఆయనను అడగాలి. పత్రికలలో వెలువడిన వార్తలను బట్టిగాక, ప్రత్యక్షంగా సంగతి సందర్భాలు ఆయన ముఖంగా తెలుసుకోవడం మంచిది అని మొరార్జీ చెప్పారు.

అన్య దేశాలకు వెళ్లేవారికి ద్రవ్యం

రిజర్వుబ్యాంకు మంజూరు విధానంలో మార్పు

బొంబాయి, అక్టోబరు 4: అన్యదేశాలకు వెళ్లేవారికి విదేశీద్రవ్యం మంజూరు చేసే సందర్భంలో రిజర్వుబ్యాంకు విధానం మార్పు చెందింది.

ఇకమీదట ఇతర ప్రభుత్వాల, లేదా ప్రభుత్వమైన అంతర్జాతీయ సంస్థల ఆహ్వానంపై సాంస్కృతిక, విద్యా విషయక వైజ్ఞానిక సంబంధాలను పెంపొందించేందుకు వెళ్లేవారి పరిమితంగా విదేశీద్రవ్యం ఇస్తారు. వారు అదనంగా ఒక వారంరోజులు అయాదేశాలలో వుండటానికి కూడా అనుమతిస్తారు. అయితే అదనంగా విదేశీద్రవ్యం ఏమీ ఇవ్వరు.

ఇంతవరకూ ఇతరదేశాలలోని కొన్ని విశ్వవిద్యాయాలలో ప్రవేశం పొందిన విద్యార్థులకే విదేశీ ద్రవ్యం ఇస్తున్నారు, ఇప్పుడు ఆ విశ్వవిద్యాయాల సంఖ్యను పెంచి వాటిలో ప్రవేశం లభించాలన్న షరతులేకుండానే విదేశీ ద్రవ్యం మంజూరు చేయటానికి నిశ్చయించారు.

ఇంతకుముందు వార్తాసంస్థల విలేఖరులకు మాత్రమే ముఖ్యమైన అంతర్జాతీయ సమావేశాలకు వెళ్లేందుకు విదేశీ ద్రవ్యం ఇస్తూ వుండేవారు. ఇప్పుడు పెద్ద పెద్ద పత్రికల ప్రతినిధులకూ, ఏ పత్రికకూ చెందక స్వతంత్రంగా జీవించే జర్నలిస్టులకూ కూడా విదేశీద్రవ్యం ఇస్తారు.

శ్రీమతి సిరిమావో

కొలంబో, అక్టోబర్ 5: సింహళ ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే అక్టోబర్ 7 వ తేదీ, 9 వ తేదీలలో బయలుదేరుతున్నారు. ఆమె కుమారుడు సుస్థితుడవుతున్నందువల్ల ఈ ప్రయాణం ఇట్లా వాయిదాపడింది.

అక్కువ నష్టకరమైన టైర్ మేన్స్‌ఫీల్డ్ అక్కువ నష్టకరమైన టైర్
అక్కువ వైశ్యవడిచే టైర్ మేన్స్‌ఫీల్డ్ అక్కువ వైశ్యవడిచే టైర్
పరిశోధనలో ప్రయోగములు టైర్ మేన్స్‌ఫీల్డ్ పరిశోధనలో ప్రయోగములు టైర్



వేరియబుల్ టిప్ ట్రెడ్‌లను ట్రగ్గింపును
భిన్నమైన నిర్మాణము టైర్ బర్స్‌ను ట్రగ్గింపును
అక్కువ వైశ్యవడిచే టైర్ బర్స్‌ను ట్రగ్గింపును, అక్కువ వర్షపుతో స్కిడ్డింగ్‌ను నివారిస్తుంది

మేన్స్‌ఫీల్డ్

హై-బార్ మరియు మల్టి-మైలర్ టైర్లు,
ట్రక్ మరియు బస్ కొరకు.

MRF

మద్రాస్ రబ్బర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
(మేన్స్‌ఫీల్డ్ టైర్ అండ్ రబ్బర్ కంపెనీ, యు.ఎస్.ఎ. యొక్క సహకారముతో)
టైర్-నిర్మాణములో 50 సంవత్సరముల అనుభవము

10 గ్రామాలకు లాభించే వాలగలమంద ఆనకట్ట

మాజీమంత్రిడా॥ గోపాలరెడ్డిచేశంకుస్థాపన

(స్వకీయ విలేఖరి)

కాళహస్తి, అక్టోబరు 5: ఇక్కడికి సమీపంలోని శిద్ధి గుంట దగ్గర, 2, 3 వేల ఎకరాలను సాగులోనికి తేగల వాలగలమంద ఆనకట్టకు గత మంగళవారం కేంద్ర మాజీ మంత్రి డా॥ బి. గోపాలరెడ్డి నేడో క్తంగా శంకుస్థాపన చేశారు.

డాక్టరు. గోపాలరెడ్డి, రాష్ట్రమంత్రులు శ్రీ ఎ. బలరామిరెడ్డి, శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ప్రధాన ఇంజనీరు శ్రీ మల్లారెడ్డి, సూపరింటెండింగ్ ఇంజనీర్లు శ్రీ రాజారావు, శ్రీ జగన్మోహనరావు, పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు రాగా, వారికి వెంకటగిరి సమితి అధ్యక్షుడు, ఆప్యాస సంఘాధ్యక్షుడు అయిన శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి, చిత్తూరు జిల్లా పరిషత్ అధ్యక్షుడు, కాళహస్తి తాలూకా సమితి అధ్యక్షుడు బ్యాండు మేళములతో స్వాగత మిచ్చారు.

శంకుస్థాపనోత్సవసందర్భంగా జరిగిన సభకు మంత్రి శ్రీ ఎ. బలరామిరెడ్డి అధ్యక్షత వహించారు. ప్రార్థనానంతరం శ్రీ పి. వెంకటరెడ్డి మంత్రిపుంగవులకు స్వాగతపత్రములు సమర్పించారు. శ్రీ బలరామిరెడ్డిగారి కృషితో శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ఈ ఆనకట్ట నిర్మాణమును మంజూరు చేశారంటూ మంత్రులిరువురిని ప్రశంసించారు.

మంత్రి శ్రీ బలరామిరెడ్డి సభను ప్రారంభించారు. మంత్రి శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి మాట్లాడుచూ, ఈ ఆనకట్ట 18 మాసములలో పూర్తి కాగలదని, ఇట్టి చిన్న పథకములు వీలున్నచోట నిర్మించిన 2 సం. లలో ఫలితమిచ్చు నన్నారు. మంత్రి శ్రీ బలరామిరెడ్డి మాట్లాడుచూ, ఇట్టి చిన్న ప్రాజెక్టులు 2, 3 వేల ఎకరాల భూమిని సాగులోకి తెచ్చునని, 10 గ్రామాలకు లాభము కలుగు నన్నారు. స్వరాజ్యమునకు ముందు బ్రిటిష్ ప్రభుత్వము ఏమి చేసినదీ, ఇప్పుడు కాంగ్రెసు ప్రభుత్వము ఏమి చేయుచున్నది ప్రజలే నిర్ణయించి తీర్పు చెప్పాలన్నారు.

డా. బి. గోపాలరెడ్డి మాట్లాడుతూ ఇలా అన్నారు: శ్రీ బలరామిరెడ్డిగారి కృషితో శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డిగారి సహకారముతో ఈ స్కీము ఫలించినది. కొత్త మెట్ట సాగు లాభకరమైనదు రైతులకు ఎంతో లాభము చేకూరగలదు. వెనుకబడినవారము అని చెప్పుకుంటూ ఉంటే బాగుండదు. ఆత్మవిశ్వాసముతో వారివారికి తగినట్లు దేశాభివృద్ధికి పనిచేసి, ఆర్థిక సౌష్ఠవమునకు తోడ్పడాలి.

ఈ ప్రాజెక్టు నీరు వృథాకాకుండా చూడాలి. ఈ ప్రాజెక్టుఖర్చులో కొంత భరించుటకు ప్రభుత్వమునకు అభివృద్ధి పన్ను కట్టండి. ఇంకొకచోట మరితోడ్క ఆనకట్ట కట్టుటకు తోడ్పడుతుంది. నేడు భూదేవికి గంగాదేవి తోడ్పడుచున్నది.

ఇచ్చట రైతులకు ఉన్న చిన్న జలాశయముల నీరు వృథాగా సముద్రములోనికి పోకుండా మళ్లించి పొలాలకు సద్వినియోగమయ్యేట్లు చూడాలి. ఇంకనూ కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టనిదే దేశములో క్షామము మాసిపోదు.

కాంగ్రెసు ప్రజలకు మంచి పనులుచేసి ప్రాబల్యము సంపాదించు మన్నదే అని ఓర్వలేని పార్టీలు యున్నవి. ఈ 10 సం. ల కాలములో శ్రీ సంజీవరెడ్డి నాయకత్వమున రాష్ట్రములో విద్య, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో ఎంతో అభివృద్ధిని సాధించాము. ఇంకనూ సాధించనున్నాము.

మేము పార్టీఅభివృద్ధికై కాంగ్రెసు మంత్రిపదవులకు రాజీనామాచేసి, ప్రజల్లోమెలగి వారి అవసరాలు తీర్చుచూ మా టద్దేశము. ఒకటుట ఉండి ఎంతో సేవ చేయవచ్చునని రుజువు చేయుటకే కామరాజు పథకము పనిచేయించి ఒకటుటకు వచ్చినాము. చిన్న చిన్న పనులకు ప్రభుత్వమునకు చూడక మీరే చేసుకొనుటకు యత్నించండి.''

శ్రీ పి. వెంకటస్వామిరెడ్డి వందన సమర్పణ చేశారు.

పథకం వివరములు

అక్కుర్తి రైలుస్టేషన్‌కు 1½ మైళ్ల దూరములో వలగలమంద ఏరు ప్రవహించుచూ స్వర్ణముఖి నదిలో కలియుచున్నది. ఈ ఏరుకు అడ్డముగా 550 అడుగుల పొడవున ఆనకట్ట నిర్మించి తద్వారా 8 మైళ్ల పొడవు కాల్వ త్రవ్వి, కాళహస్తి తాలూకాలోగం కలువకూరు, పిడిపిటిమాల ఎడవూడి, పెరుమల్లపల్లి, జంగాలపల్లి, ఆనకవోలు, మాంబాక, పిరిమిడి చెరువులకు నీరు సరఫరా చేయబడును. ఈ ఏటి వరదనీరు 10 రోజులలో చెరువులు నింపుటకు అనువుగా కాలువలు త్రవ్వబడును. ఆనకట్టపైన 2 అడుగుల తలుపులు కూడా అమర్చబడును. ఈ పథకమువలన ప్రస్తుతము సాగుబడిలో నున్న 1698 ఎకరములకు సమృద్ధిగా నీరు అభించుటయే గాక కొత్తగా 750 ఎకరాలు సాగులోనికి వచ్చును. మొత్తము 2,448 ఎకరములు మాగాణి భూమికి నీరు సరఫరా చేయబడును. ఈ ప్రణాళికవలన ప్రభుత్వమునకు రు. 9,83,000 లు ఖర్చగును. దీనివలన ప్రభుత్వమునకు 2.39 ఆర్థికలాభము కలుగునని అంచనా. ఈ పథకమువలన సుమారు 810 టన్నుల అధిక ఆహారోత్పత్తి కాగలదు.

1964 లో నాగ భూమిలో ఎన్నికలు

కలకత్తా, అక్టోబరు 4: నాగాలాండులో 1664 జనవరి 6 మొదలు 18 లోపల పరిస్థితి అనుసరించి ఎన్నికలు జరగవచ్చునని నాగాలాండు ముఖ్యమంత్రి శ్రీ షిలూ ఆవో అన్నారు.

ప్రధానమంత్రి శ్రీ నెహ్రూతో ఈ ఎన్నికల వ్యవహారాన్ని చర్చించడానికి ఢిల్లీకి పోతూ ఆయన దారిలో ఇక్కడ కొంచెంసేపు ఆగారు. ఈ జరగబోయిన ఎన్నికలకు ప్రాథమికమైన ఏర్పాట్లన్నీ పూర్తి అయినాయని శ్రీ ఆవో చెప్పారు.

నిర్మాణాత్మక కృషిద్వారా ప్రజలతో సాన్నిహిత్యం

కాంగ్రెసు కార్యకర్తలకు రక్షణమంత్రి హితవు: చైనా వైఖరినిగూర్చి హెచ్చరిక

పూనా, సెప్టెంబరు 30: సామ్యవాద లక్ష్యసాధనకై దేశానికి నాయకత్వం వహించవలసిన బాధ్యత కాంగ్రెసుపార్టీమీద ఉన్నదని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు ఇక్కడ ఉద్ఘాటించారు.

ప్రతి కాంగ్రెసువాది కాంగ్రెసు ఆదర్శాలను అమలుచేసి, నిర్మాణాత్మక కృషిద్వారా ప్రజలతో సన్నిహిత సంబంధాలను అభివృద్ధి పరచుకోవాలని ఆయన హితవు చెప్పారు.

శ్రీ చవాన్ స్థానిక కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో "కామరాజు పథకం" విశిష్టతను వివరిస్తూ, పదవి వ్యామోహాన్ని విడనాడి, ప్రజాసేవకు తమను తాము అంకితంచేసుకోవలసిందిగా కాంగ్రెసు కార్యకర్తలను ఉద్బోధించటమే దాని లక్ష్యమన్నారు.

చైనా సంగతి ప్రస్తావించి, అది భవిష్యత్తులోచైనా భారతదేశంతో సర్వంగా ప్రవర్తిస్తుందనుకొనటం భ్రమయేనని అన్నారు. ఒకవంక శాంతిపరిరక్షణకు ప్రపంచ వ్యాప్తంగా కృషి జరుగుతుండగా, ఆయుధ పరిజ్ఞానమధ్య కలతలు తెచ్చిపెట్టడానికి చైనా ప్రయత్నిస్తోందన్నారు.

ప్రస్తుతం వెంకొన్న అత్యవసర పరిస్థితిలో స్వయంపోషకత్వాన్ని సాధించేదుకు మహత్తరకృషి కొనసాగించవలసిందని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. దేశరక్షణకేగా, ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యాలను కాపాడుకునేందుకు కూడా సంసిద్ధం కావాలని వివరించారు.

అంతకు మునుపు మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎం ఎస్. కన్వార్ మాట్లాడుతూ, రాష్ట్ర కాంగ్రెసులో పరిపాలనా, వ్యవస్థా విభాగాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు కలవన్నారు.

కేన్సర్ వ్యాధికి కొత్త మందు

లండన్, అక్టోబర్ 5: పుట్టకురుపు వ్యాధి పెరుగుదలను అరికట్టగల ఒక కొత్త మందుపై బ్రిటన్లో ప్రయోగాలు జరుగుతున్నాయి. ఈ మందు మానవశరీరంలో పుట్టకురుపు కణాల పెరుగుదలను అరికట్టగలదని ఆశిస్తున్నారు.

పుట్టకురుపు వ్యాధి పెరుగుతున్నప్పుడు లోపల ఒక పదార్థం ఉత్పత్తి అవుతుందని, దానితో సన్నని పొగలు తయారై అవి చుట్టూ ఉన్న పొరలకు వ్యాపిస్తాయని, వాటి చుట్టూ పుట్టకురుపు కణాలు పెరుగుతాయని ప్రొ. ఆర్. ఏ. ఓ మేరా కనిపెట్టారు. వారి పరిశోధనను ఆధారంచేసుకుని ఈ కొత్తమందును కనిపెట్టారు. దీనిపై కొంతకాలంగా ప్రయోగాలు జరుగుతున్నాయి. ఇది ఈ పదార్థం ఉత్పత్తి కాకుండా నిరోధించగలదని ప్రయోగాలు తెల్పాయి. అయితే ఈ మందుతో పుట్టకురుపు వ్యాధి పూర్తిగా నివారించవచ్చునని ఆశను పెట్టుకోవద్దని వైద్యాధికారులు హెచ్చరించారు.

శస్త్రచికిత్సలకు ఉపయోగించే కత్తెరలకు బ్రిటిష్ ప్రమాణాలసంస్థ ఒక కొత్త బ్రిటిష్ ప్రమాణాన్ని తయారుచేసింది. ఆరోగ్య మంత్రిత్వశాఖ అభ్యర్థనపై సంస్థ దీనిని తయారుచేసింది.

సాంఘిక సమానత, ఐక్యత: భారత్ మన గమ్యానికి ముఖ్యం

రాష్ట్రపతి ఉద్ఘాటన: ఛాందసభావాలు దురాచారాలు విడనాడాలని విజ్ఞప్తి

బొంబాయి, అక్టోబరు 1: భారతదేశం లగు గౌరవ హోదాలతో మన గణతంత్రం సాంఘిక సమానత ఐక్యత చాలా ముఖ్యమని రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ నేడు సూచించారు.

బొంబాయి సాంఘిక సంస్కరణ మండలి వజ్రోత్సవాలు ప్రారంభిస్తూ రాష్ట్రపతి సాంఘిక దురాచారాలు, ఛాంద సభావాలు, విడనాడవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు, ఇవి సాంఘిక ప్రగతిని నిరోధిస్తాయని హెచ్చరించారు. మహారాష్ట్ర తాత్కాలిక గవర్నరు శ్రీ హెచ్ తెచానని అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ కన్నవార్, మంత్రులు వచ్చారు. మండలి వ్యవస్థాపకులలో ఒకరయిన శ్రీ టి. వి. కుంటర్ణి, 80 ఏండ్ల వృద్ధు సంఘ సేవకులుఅయిన శ్రీ బి. ఎస్. కుంటర్ణిగారకు రాష్ట్రపతి ఉన్నిశాలువను బహూకరించారు. 38ఏండ్లుగా మండలి కార్యాలయం నౌకరుగా పనిచేస్తున్న శ్రీ అర్జున్ లెం జేల్కార్‌కు రు: 500 విలువగల రక్షణపత్రాన్ని అందజేశారు శ్రీ రాధాకృష్ణన్ ఇలా ప్రసంగించారు:

"వికాసంపొందిన వ్యక్తికి విశిష్టమయిన ఛాందసాలు వుండవు. మారవాళిసంతనూ ఒకటిగానే చూస్తాడు. ప్రపంచం ముందుకు నెడుతున్నదంటే ఇట్టి మహనీయులే కారణం."

"ఈ అత్యవసర స్థితిలో ప్రజలు ఏకీకరించాలంటే కులమతాతీతాలు వదలుకోవాలి. సాంఘిక అవరోధాలను అధిగమించాలి. స్త్రీ పురుషులు సమానంగా పరిగణించబడాలి. పుస్తకాలలో సాంఘికసంస్కరణ శాసనాలు వ్రాయించవచ్చు. కాని అవి అమలుకావడం కష్టం. స్త్రీలపట్ల మనంచూపే వైఖరి అసమానకరమైనది. అట్టిదానికి విరుద్ధమయినది ఏదీ చేయవద్దని విజ్ఞప్తి చేస్తున్నాను."

"మరో దురాచారం అస్పృశ్యత. అది ఇంకా సాగుతూనే వున్నది. కేరళలో ఈ పిచ్చి ఎక్కువ. ఎన్నికలకూడా ఈ సమస్య ఆధారితమైనదికనుకనే జరిగినట్లు విన్నాను. ఎలా ఎంతకులం సంగతి వారు చూసుకోవడం దేశం నాశనమవడానికే దారితీస్తుంది. హిందూమతం నిరంతరం సంస్కరించబడుతూనే వచ్చింది మానవ భావాలను ఇముడ్చుకుంటున్నది. అయితే మానవాళివల్ల ప్రేమ ముఖ్యమని నొక్కి చెప్పుతున్నది.

విదేశాలలోని భారతీయులకు సాంస్కృతిక-పరిశోధన కేంద్రంగా ఉపయోగపడగల భవనానికి శ్రీ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవం గావించారు. దీనికి రు. 30 లక్షలు ఖర్చయింది. శ్రీ రాధాకృష్ణన్ ఇలా ప్రసంగించారు:

"భారతీయులు చిరకాలంగా విదేశాలకు వెడుతూ వస్తున్నారు. కాని భారతీయ ప్రభావం సాంస్కృతిక, సాహిత్య, కళా, మత, రూపాలలోనే వున్నది. రాజకీయమయిన ఆశలు లేవు. ఆ దేశాలను బయంచి అధివత్యం చేజిక్కుంచుకోవాలని లేదు."

"ఇటువంటి భవనం నిర్మించుకోవడం హర్షించదగినదే. విదేశాలకు వెళ్లిన భారతీయులు చేసిన మంచిపని గురించి చెప్పవలసినదిగురించికూడా తెలుసుకోవడం సమంజసం. ఏ దేశంలోవున్న భారతీయులు ఆ దేశస్థులతో కలిసిమెలిసివుంటూ ఆ దేశం అభివృద్ధికి పాటుపడడం మంచిది. సహనం, అహింస, సానుభూతి, అనే మూడు ఉన్నతమైన లక్షణాలు కలవారే భారతీయులు. కనుక మన భావాలను, సంప్రదాయాలను విలువ వుంటుంది."

"భారతదేశం మొదటినుంచీ అధ్యాత్మికవిలువలకే ప్రాముఖ్యాన్నిస్తూ వచ్చింది. విశ్వజనీనత ముఖ్యమని, హృదయాలు-మనస్సులు కలవాలనీ వాదిస్తూ వచ్చింది. కనుక భారతీయులు ఎక్కడవున్నా ఈ విలువలనే పాటించి కృషి చేయాలి."

శ్రీ రాధాకృష్ణన్ అగ్నిప్రాణాల నిర్మాణం, శాస్త్ర-సాంకేతిక, జ్ఞానాభివృద్ధిప్రస్తావించారు. భారతీయ సమాజ్ ఈ భవనాన్ని నిర్మించింది. అధ్యక్షులు శ్రీ ఎస్. జె. పాటిల్ స్వాగతమిచ్చారు.

సాంఘిక సమానత, ఐక్యత: భారత్ మన గమ్యానికి ముఖ్యం

రాష్ట్రపతి ఉద్ఘాటన: ఛాందసభావాలు దురాచారాలు విడనాడాలని విజ్ఞప్తి

బొంబాయి, అక్టోబరు 1: భారతదేశం లగు గౌరవ హోదాలతో మన గణతంత్రం సాంఘిక సమానత ఐక్యత చాలా ముఖ్యమని రాష్ట్రపతి శ్రీ రాధాకృష్ణన్ నేడు సూచించారు.

బొంబాయి సాంఘిక సంస్కరణ మండలి వజ్రోత్సవాలు ప్రారంభిస్తూ రాష్ట్రపతి సాంఘిక దురాచారాలు, ఛాంద సభావాలు, విడనాడవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తిచేశారు, ఇవి సాంఘిక ప్రగతిని నిరోధిస్తాయని హెచ్చరించారు. మహారాష్ట్ర తాత్కాలిక గవర్నరు శ్రీ హెచ్ తెచానని అధ్యక్షత వహించారు. ముఖ్యమంత్రి శ్రీ కన్నవార్, మంత్రులు వచ్చారు. మండలి వ్యవస్థాపకులలో ఒకరయిన శ్రీ టి. వి. కుంటర్ణి, 80 ఏండ్ల వృద్ధు సంఘ సేవకులుఅయిన శ్రీ బి. ఎస్. కుంటర్ణిగారకు రాష్ట్రపతి ఉన్నిశాలువను బహూకరించారు. 38ఏండ్లుగా మండలి కార్యాలయం నౌకరుగా పనిచేస్తున్న శ్రీ అర్జున్ లెం జేల్కార్‌కు రు: 500 విలువగల రక్షణపత్రాన్ని అందజేశారు శ్రీ రాధాకృష్ణన్ ఇలా ప్రసంగించారు:

మునకవల్ల, చవుడువల్ల 120 లక్షల ఎకరాలకు దెబ్బ

భూసార సంరక్షణ కార్యక్రమాలపై కేంద్రమంత్రి డా॥ రామ్‌సుభాగ్‌సింగ్ వివరణ

పసాద్ (గుజరాత్) అక్టోబరు 4: నీళ్లు నిలిచినందువల్లనైతేనేమి, చవుడు కొట్టుకునిపోయినందువల్లనైతేనేమి దేశంలో సుమారు 1 కోటి 20 లక్షల ఎకరాల భూమి దెబ్బతినిపోయిందని కేంద్ర వ్యవసాయశాఖ సహాయమంత్రి డా॥ రామ్‌సుభాగ్‌సింగ్ నేడు ఇక్కడ భూసార సంరక్షణ ప్రాముఖ్యాన్ని వివరిస్తూ చెప్పారు.

దేశంలో సుమారు 20 కోట్ల ఎకరాల భూమికి వెంటనే భూసార రక్షణ, నీటి వసతులు కల్పించవలసిన అవసరం కనిపిస్తుందని కూడా ఆయన ఇక్కడ ఏర్పాటైన రైతు దినోత్సవాన్ని ప్రారంభిస్తూ చెప్పారు.

ఈ సమస్యను పరిష్కరించేందుకే ప్రభుత్వం ఆర్థిక ప్రాధాన్యం ఇచ్చి భూసార సంరక్షణ కార్యక్రమాలను ప్రారంభించిందనీ, మొదటి రెండు ప్రణాళికల కాలంలో 30 లక్షల ఎకరాల భూమిలో ఈ కార్యక్రమాలను అమలు జరిపేందుకై రు 19 కోట్ల 60 లక్షలు ఖర్చు చేసిందనీ తెల్పారు.

మూడవ పంచవర్ష ప్రణాళికా కాలంలో 1 కోటి 10 లక్షల ఎకరాల భూమిలో ఈ చర్యలు అమలు కావలసిందని ఆయన నివేదించారు.

దేశంలో సగుదాయిభూమి, అవసరమైన ఉన్నభూమి తక్కువగా ఉన్నదని చెబుతూ, లోయలను వినియోగించుకోవటం అర్థిక దృష్టికి లాభకరం కావచ్చునని డా. సింగ్ సూచించారు. "ఈ లోయలలో బాయిల్, యూకలిప్టస్, సిన్సోనటి వృక్షాలు, పెంచవచ్చు. కరకరాల వర్షాగ్రహం పడించవచ్చు" అని ఆయన వివరించారు.

మంత్రి లోగడ సుమారు 65 లక్షల ఎకరాల భూమి లోయలోనికి జారిపోయిందని, ఈ కారణంగా రు 60 కోట్ల నష్టం వాటిల్లిందని ఆయన వివరించారు.

విజ్ఞాన శాస్త్రాభివృద్ధి ఆవశ్యకత

నాందేడు, సెప్టెంబరు 30: ఆధునిక ఆయుధాల విషయంలో దేశం స్వయం సమృద్ధం అయ్యేందుకు విజ్ఞానశాస్త్ర సాంకేతిక విద్యాభివృద్ధి అవసరమని రక్షణమంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు ఇక్కడ నొక్కి చెప్పారు.

ఆధునిక యుద్ధతంత్రం, మనుష్యసంపద మీదకాక, విజ్ఞానశాస్త్రంలో సాధించిన అభివృద్ధిమీద ఎక్కువగా ఆధారపడి ఉన్నదనీ, ఈ శాస్త్రవేత్తలు సాధించిన ఫలితాలవల్లనే రష్యా, అమెరికాలు ఈనాడూ ఇంతశక్తివంతమైనవిగా ఉన్నాయనీ శ్రీ చవాన్ ఇప్పుడొక బహిరంగసభలో ప్రసంగిస్తూ వివరించారు.

చైనీయుల దండయాత్ర చరిత్రను తెల్పుతూ, భారతదేశం సమైక్యంగా శత్రువు తెదుర్కొనడానికి కృతనిశ్చయమై ఉన్నదని గ్రహించిన మీదటే చైనీయులు ఈ మధ్య తమపై ఉపసంహరించుకున్నారని రక్షణమంత్రి చెప్పారు అయితే ప్రమాదం తీరిపోయిందని భావించే వీలులేదనీ, నిరంతరం అప్రమత్తంగా ఉండటం అవసరమనీ హెచ్చరిక చేశారు.

సాయుధ దళాలలోచేరి మాతృదేశంకోసం మహత్తర త్యాగాలు చేయడానికి సంసిద్ధం కావలసిందని శ్రీ చవాన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు

మహారాష్ట్రా ప్రాంతం కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, కాంగ్రెసుపార్టీలో వీరికులు, వర్గాలు ఉండటం వల్లనే "కామరాజు పథకాన్ని" అంగీకరించటం జరిగిందని సూచించటం పూర్తిగా పొరపాటని రక్షణమంత్రి అన్నారు.

గత కొన్నిసంవత్సరాలుగా కలిగిన అనేక పరిణామాల మూలంగా ఈ పథకం అవసరమైందనీ, సమిష్టి నాయకత్వాన్ని సృష్టించటమే ఈనాటి కర్తవ్యమనీ, కాంగ్రెసు కార్యకర్తలు ఈ లక్ష్యంతోనే పనిచెయ్యాలనీయని విజ్ఞప్తిచేశారు.

ఈ సమావేశానికి 500 మందికి పైగా కార్యకర్తలు హాజరయారు. ముఖ్యమంత్రి శ్రీ ఎం. ఎస్ కన్నవార్, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ సదాశివరావు పాటిల్‌కూడా ప్రసంగించారు.

జాండు
అశోకారిష్ట
ఆరోగ్యముగా వున్నా
అనారోగ్యముగా వున్నా
స్త్రీలకు వరప్రసాదిని
Telu.63-64

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radha Krishna, at the Andhra Patrika Press: 6 & 7, Thambu Chetty Street, Madras-1. Editor: S. Sambhu Prasad, Phone: Madras 22244 & 21747 Hyderabad 42703

తనఖా పెట్టే భూముల సర్టిఫికేట్ నిబంధనలు

సవరింపజేయడానికి ప్రయత్నాలు విజయనగరం సమావేశంలో వెల్లడి

(స్వకీయ విలేఖరి)

విజయనగరం, అక్టోబరు 3: ప్రభుత్వం రైతులకి ఇస్తున్న తక్కావీబుణాలూ, నూతులు తవ్వడానికి ఇచ్చే గ్రాంటులూ సహకార భూమి తనఖాబ్యాంకుల ద్వారా ఈయవలసినదిగా ఇక్కడ జరిగిన సహకార భూమి తనఖా బ్యాంకుల జిల్లా మహాసభకు అధ్యక్షత వహిస్తూ, ఆంధ్రప్రదేశ్ సహకార భూమి తనఖా బ్యాంకు అధ్యక్షులు, శ్రీ కాసు వెంగళరెడ్డి (ఎం. పి.) ప్రభుత్వాన్ని కోరారు. మహాసభను విజయనగరం కో— ఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకు అధ్యక్షులు శ్రీ పూసపాటి లక్ష్మీనరసింహ రాజుగారు ప్రారంభించారు.

శ్రీ వెంగళరెడ్డి తన అధ్యక్షోపన్యాసంలో ఇంకా ఇలా అన్నారు. "ఎక్కువ పండించాలి అంటూ ప్రభుత్వం ప్రకారం చేయడమే కాని ఎక్కువ పంటలు పండించడానికి తగిన అవకాశాలు కల్పించడంలేదు." సమావేశ ప్రారంభంలో కేంద్ర సహకార భూమి తనఖాబ్యాంకు కార్యదర్శి శ్రీ ఎం. దత్తాత్రేయుడు స్వాగత వచనాలు పలుకుతూ, భూమి తనఖా బ్యాంకుల నిర్వహణలో ఎదుర్కొంటున్న కొన్ని సమస్యల గురించి ప్రస్తావించారు. "ఋణాలు మంజూరు అవడంలో విపరీత మయిన జాగు జరుగుతోందనే ఫిర్యాదు ఎక్కువగా ఉంది. ఇందుకు ముఖ్యకారణం "ఎన్‌కంబరెన్సు సర్టిఫికేటు" వలన జరుగుతోంది. తనఖాకి ఇచ్చే భూమి గత 23 సంవత్సరాల సంచీ ఎవరి హక్కు అనుభవాలలో ఉందో రికార్డు మూలంగా చూపించాలని నిబంధన ఉంది. గుజరాత్, మహారాష్ట్రల్లో ఈ నిబంధన 12 సంవత్సరాలు మాత్రమే ఉంది. ఈ విధంగానే మన రాష్ట్రంలో కూడా 12 సంవత్సరాల రికార్డు చూపిస్తే సరిపోయే విధంగా నిబంధనలు మార్చడానికి ప్రభుత్వంతో సంప్రదిస్తున్నాము" అన్నారు.

జిల్లా పరిషత్ అధ్యక్షులు శ్రీ రాజా సాగి సీతారామరాజుగారు, కో— ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు డెవలప్‌మెంటు ఆఫీసర్ శ్రీ ఎన్. సి. ఎన్. ఎన్. రాజుగారు, శ్రీ గంట్యాన కామయ్యనారాయణగారు తదితరులు కూడా సంగించారు.

మహాసభలో సహకార భూమి తనఖా బ్యాంకులు నిర్వహణలో ఎదుర్కొంటున్న అనేక సమస్యలను గురించి చర్చించ బడింది. (స్వ. వి)

బిజెర్టా నుంచి ఫ్రాన్సు నిష్క్రమణం

ట్యూనిస్, అక్టోబరు 4: ట్యునీషియాలో బిజెర్టా సైనికస్థావరాన్నుంచి ఫ్రాన్సు నిష్క్రమిస్తున్నది. అక్టోబరు 15వ దానిని ట్యునీషియాకు అప్పగిస్తున్నది. ఇక ఇప్పుడు ఆ స్థావరం వ్యవహారంలో ఇతర సమస్యలను గూర్చి ఫ్రాన్సు, ట్యునీషియాల మధ్య మంతనాలు జరుగుతాయి. ఇదిగూడా అక్టోబరు 15 లోగా జయప్రదంగా పూర్తికాగలదని ట్యునీషియా అధ్యక్షుడు బూర్గుబా పార్లమెంటుకు తెలియజేశారు.

పాలయొక్క గుణములుగలిగినది...


క్యాడ్‌బరీస్ మిల్క్ చాక్‌లెట్
మిఠాయిని మించినది ... ఆహారము!


చల్లగా హాయిగా ఉంటుంది
బిన్నీవారి
మెకోలిన్ మరియు
WB 275 X డ్రిల్
మెకోలిన్ సూక్ష్మరంధ్రాల నేత దగ్గర దృశ్యము
BINNY'S FABRICS
BINNY & CO. (MADRAS) LTD
ప్రత్యేకంగా డిజైను కావింపబడిన సూక్ష్మరంధ్రాలవల్ల మెకోలిన్ మీ శరీరానికి, ఉక్కపెట్టక గాలి బాగా తగులుతుంది. అప్పుడు రంగులు వెయబడ్డ అనేక ఛాయలలో లభిస్తుంది. WB 275 x డ్రిల్ తెల్లగా చలువ చేయబడడంచేత మీకు హాయిని కలిగిస్తుంది. WB 275 x ఎర్సిరైడ్డ్ కావింపబడినది. శానిఫ రైడ్డ్ అనే ముద్ర కలిగి ఉంటుంది. ఏం నందేహంలేదు మీ నామ్ముకు మంచి చలువ.
మీరు కావలసిన అన్ని అట్టి కంట్రోలు వరలను అనుమతి పొంద ఈ సైనుబోర్డును ప్రదర్శించి బిన్నీ స్టాకిస్టులు వద్ద కంట్రోలు వరలను కొనండి
ది బకింగ్‌హామ్ & కర్నాటక కంపెనీ లిమిటెడ్ బిన్నీ & కంపెనీ (మద్రాసు) లిమిటెడ్ వారి శాఖ
AWT/BC/MD/24